జిల్లా ప్రజలకు "చవితి" శుభాకాంక్షలు: కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వ సుపరిపాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు సంతృప్త స్థాయిలో అందాలని, జిల్లా ప్రజలకు పరిపూర్ణమైన ఆయురారోగ్యాలు సిద్ధించాలని కోరుకుంటూ.. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు. ఈ నెల 07న "వినాయక చవితి" పర్వదినాన్ని పురస్కరించుకుని... వారు శుక్రవారం ఒక ప్రకటనలో.. జిల్లా ప్రజలకు తమ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగలు, వేడుకలు.. మన సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతిబింబాలు అని.. ఈ వినాయక చవితి పర్వదినం.. ప్రతి ఒక్కరికీ విఘ్నాలను తొలగించి సంతోషాన్ని, ఆనందాన్ని అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఆ మహాగణపతి ఆశీస్సులతో.. ప్రతీ ఇల్లు సంక్షేమ, సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలన్నారు. పల్లెసీమలు.. పశుసంపద, వ్యవసాయ, ఉద్యాన పంటలతో సుభిక్షంగా కలకళలాడాలని ఆకాంక్షిస్తూ..కలెక్టర్ శివశంకర్ లోతేటి తో పాటు ఎస్.పి. హర్షవర్ధన్ రాజు, జేసి అదితి సింగ్, ఎంపీలు, జిల్లాలోని ఎం.ఎల్.సీలు, ఎమ్మెల్యేలు ఆ ప్రకటనలో జిల్లా ప్రజలందరికీ "వినాయక చవితి" శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ గణపతి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, అందరి భాగస్వామ్యంతో అభివృద్ధిలో జిల్లాను ముందంజలో నిలపాలని వారు అభిలషించారు. ఆనందోత్సాహాలతో గణపతి ఉత్సవాలను నిర్వహించుకోవాలని లో కోరారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 7, సెప్టెంబర్ 2024 8 పేజీలు

రిమ్స్ ఆరోగ్యశ్రీలో

జంతర్ మంతర్

• అనర్హులకు ఖాతాల్లోకి సేవల అమౌంట్..

విశాలాంధ్ర-కడప : ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ రిమ్స్ ఆరోగ్యశ్రీలో జంతర్ మంతర్ చోటు చేసుకుంది.ఆ ఆరోగ్య శ్రీ సేవలకు సంబంధంలేని అనర్హులకు డబ్బులు పడ్డాయని అక్కడ పనిచేసే డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, క్లాస్ నాల్గవ తరగతి సిబ్బంది, ఎంఎన్ఓలు, ఎఫ్ఎన్ఓలు, ఓటి అసిస్టెంట్లు విస్మయానికి గురౌతున్నారు. రిమ్స్‌లో అన్ని విభాగాలకు ఆరోగ్య శ్రీ కేసులు వస్తూ ఉంటాయి. ఆ కేసులకు సంబంధించిన పేషెంట్లను చూసే బాధ్యత ప్రధానంగా డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, ఫోర్త్ క్లాస్ నాల్గవ తరగతి సిబ్బంది, ఎఫ్ఎన్ఓలు, ఎంఎన్ఓలు, ఓటి అసిస్టెంట్లకు చెందుతుంది.ఆ ఆరోగ్య శ్రీ ద్వారా గవర్నమెంట్ నుంచి అక్కడ పేషెంట్ లకు వైద్య సహాయ సహకారాలు అందించినందుకు వారికి గవర్నమెంట్ నుంచి ఆరోగ్యశ్రీ డిపార్ట్మెంట్ ద్వారా అక్కడ పనిచేసిన వైద్య సిబ్బందికి అమౌంట్ పడుతుంది. అయితే కడప గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ రిమ్స్ లో అన్ని విభాగాల్లోని ఆరోగ్యశ్రీ అడ్మిషన్ లో పనిచేసే వైద్య సిబ్బందికి కాకుండా, పరిపాలన విభాగంలో పనిచేసే సీనియర్ అసిస్టెంట్లకు మరియు ఆఫీస్ సూపరింటెండెంట్లకు ఎక్కువ మొత్తంలో డబ్బులు పడ్డాయని కొంతమంది రిమ్స్ ఆరోగ్యశ్రీ లో పనిచేసే డాక్టర్లు మరియు స్టాఫ్ నర్సులు,నాల్గవ తరగతి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి : ఆరోగ్యశ్రీ సేవల నిధులు అనర్హుల ఖాతాల్లో పడడంపై అర్హులు కొందరు రిమ్స్ ఉన్నతాధికారుల దృష్టి కి తీసుకుపోయారు. ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పేషెంట్లుగా గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించాలని సంకల్పించింది. అదేవిధంగా రిమ్స్‌లో ఆరోగ్యశ్రీ పేషంట్లుగా గుర్తించి వారందరిని ఇన్పేషంట్లుగా గుర్తించి ఆయా విభాగాల్లో అడ్మిషన్ చేసుకొని ఆయా విభాగాల డాక్టర్లు మరియు అక్కడ పనిచేసే కిందిస్థాయి సిబ్బంది అందరు కలిసికట్టుగా పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించి సహాయ సహకారాలు అందించారు. అయితే వైద్య విభాగంలో పనిచేసే డాక్టర్లకు, స్టాఫ్ నర్స్ లకు, ఎఫ్ఎన్ ఓ , ఎంఎన్ఓ మరియు ఓటి అసిస్టెంట్లకు మరియు నాలుగో తరగతి విభాగం సిబ్బందికి గవర్నమెంట్ నుంచి ఆరోగ్య శ్రీ అమౌంట్ పడాల్సి ఉంది.అయితే అక్కడ ఆరోగ్యశ్రీ లో పనిచేయని మరియు కష్టపడని పరిపాలన విభాగం సిబ్బంది అందరికీ ఆరోగ్యశ్రీ డబ్బులు పడ్డాయని వారు ఆరోపిస్తున్నారు.ఇలా జరగడంతో కష్టపడిన ఆరోగ్యశ్రీ సిబ్బంది అందరు

-5లో

ఇసుకను ఉచితంగా ప్రజలకు అందించడమే

ప్రభుత్వ ధ్యేయం

– మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-రాయచోటి : జిల్లాలో ఉచిత ఇసుక పాలసీని పారదర్శకంగా అమలు చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇసుక రీచ్ నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాజంపేట మండలం, బాలరాజుపల్లెలో ఇసుక రీచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ప్రభుత్వానికి ఎటువంటి లాభాపేక్ష లేకుండా కేవలం నిర్వహణ చార్జీలు వసూలుతో వినియోగదారులకు డిపోల ద్వారా ఇసుకను సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత ఇసుక విధానం తీసుకొచ్చిన ఘనత ఒక మన ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. ఇసుక నిర్వాహకులు లాభాపేక్ష లేకుండా వినియోగదారులకు

-5లో

కస్తూరిబా పాఠశాలలో కలెక్టర్, జేసీ

విశాలాంధ్ర -సుండుపల్లె: మండల కేంద్రానికి సమీపంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా సర్వోన్నత అధికారి చామకూరి శ్రీధర్, రాజంపేట జాయింట్ కలెక్టర్ వైకోమ్ నదియా దేవిలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినిలతో జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ వైకోమ్ నదియాదేవిలు మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు,కష్టపడి చదివి మంచి మార్కులను సాధించి మంచి భవిష్యత్తును పొందాలన్నారు మంత్రం వారి విద్య సామర్థ్యాన్ని

-5లో

ప్రకృతి వనరులు ఛిద్రం !

యదేచ్ఛగా ఖనిజ సంపద దోపిడీ- వైసీపీ శ్రేణులదే కీలక పాత్ర

మంత్రులు నారా లోకేష్, కొల్లు రవీంద్ర దృష్టికి- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, కలెక్టర్‌కు ఫిర్యాదు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మట్టి బంగారం కంటే విలువైంది. స్థిరాస్తి వ్యాపారానికి ఆయువు పట్టు. దీనిని ఆసరా చేసుకొని అక్రమార్కులు కొందరు ప్రభుత్వ పోరంబోకు బంజరు గుట్ట భూముల నుండి పెద్ద ఎత్తున గ్రావెల్, సుద్ద, ఎర్ర మట్టిని తరలిస్తూ రూ.లక్షలు ఆర్జిస్తున్నారు. ఎర్రగుంట్ల, కమలాపురం మండలాల సరిహద్దు గ్రామాలైన కోడూరు, తురకపల్లె సమీపంలో గల ప్రభుత్వ గుట్ట భూముల నుండి యంత్రాల సాయంతో టిప్పర్ల ద్వారా యదేచ్ఛగా గ్రావెల్‌ను తరలిస్తూ లక్షలు దోచుకుంటున్నారు. అనుమతులు లేక పోయినా ఈ తంతు యదేచ్ఛగా కొనసాగుతోంది. కొందరు తమ సొంత వాహనాల ద్వారా ఇక్కడి నుండి ప్రభుత్వ ఖనిజ సంపద అయిన గ్రావెల్ ను తరలించడం నిత్య కృత్యంగా మారింది. పెద్ద ఎత్తున వెలుస్తున్న వెంచర్లకు, ఇతరత్రా అవసరాలకు ఈ గ్రావెల్ తప్పనిసరి కావడంతో మంచి డిమాండ్ ఉంది. ఎవరు పడితే వారు ప్రకృతి వనరు లైన ఖనిజ సంపదను ఇలా దోచుకోవడం సదరు వ్యక్తులు లక్షలాది రూపాయలు ఆర్జించడం ఏమిటన్న ప్రశ్న సర్వత్రా వ్యక్తమవు తోంది. తవ్వుకొనేది మట్టే

-5లో

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - ఖాజీపేట : పౌష్టికాహారం ద్వారానే గర్భవతులు బాలింతలు చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి పేర్కొన్నారు..పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని ఖాజీపేట సెక్టార్ లోని ఖాజీపేట - 2 అంగన్వాడి కేంద్రం బి కొత్తపల్లి సచివాలయ పరిధిలోని బి కొత్తపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు బాలింతలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గర్భవతులు, బాలింతలు పోషకాహారం తీసుకోవడం వలన కలిగే లాభాలను వివరించారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు ప్రతినెల బరువులు ఎత్తులు చూస్తారని తల్లులకు తెలిపారు. నిత్యావర సరుకులతో చేసిన ఆకృతు లు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి , ఎం ఎస్ కె ప్రేమలత, హెల్త్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు ఎంఎల్హెచ్పి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

శిష్యుడుని సత్కరించిన గురువు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు నియోజకవర్గ శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ను, గురువు భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంత రావు ఘనంగా సత్కరించారు. గురుపూజోత్సవ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యేను స్వగృహంలో కలిసి శాలువ,పూలమాలతో సత్కరించారు. హనుమంతరావు మాట్లాడుతూ బాల్యంలో తన వద్ద చదువుకున్న పుట్టా సుధాకర్ యాదవ్, గురువుకు తగ్గ శిష్యుడుగా ఎదిగారన్నారు. 16వ తేదీ బద్వేలులో జరిగే తన జన్మదిన వేడుకలకు రావాలని ఎమ్మెల్యేను ఆహ్వానించారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ గురువు చేతితో సత్కారాన్ని పొందడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టా ప్రభాకర్ యాదవ్, పాత్రికేయుడు భూమిరెడ్డి రవి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయి ఫిర్యాదుల పరిష్కారానికి గట్టి చర్యలు

విశాలాంధ్ర- చెన్నూరు : క్షేత్రస్థాయి ఫిర్యాదుల పరిష్కారానికి గట్టి చర్యలు తీసుకుంటున్నామని ఫిర్యాదులు లేని సేవే లక్ష్యంగా పనిచేయాలని వినాయక మంటపాల్లో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని ఉమ్మడి వైయస్సార్ జిల్లా విద్యుత్ శాఖ అధికారి సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్ రమణ అన్నారు. శుక్రవారం చెన్నూరు మండలంలోని చెన్నూరు 33/11 కెవి సబ్ స్టేషన్, ట్రాన్సఫార్మర్లు, లైన్ల ను క్షేత్రస్థాయిలో తనే స్వయంగా తిరిగి పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు తెలియజేశారు. అధికారులు మరియు సిబ్బందితో చెన్నూరు విద్యుత్ కార్యాలయంలో సమావేశమై తగు సూచనలు తెలియజేశారు. ఒక్క యూనిట్ విద్యుత్ కూడా వృధా కాకూడదు.సంస్థ ద్వారా సర్వీస్ పొంది మీటర్ ద్వారానే విద్యుత్ వినియోగించేల చర్యలు తీసుకోవాలని తెలిపారు. వినియోగదారునితొ మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి విద్యుత్ సమస్యలను సావధానంగా విని పరిష్కరించి సంస్థపై ప్రజలలో సంతృప్తికర స్థాయిని పెంచాలని తెలియజేశారు. విధుల్లో అలసత్వం వహించే వారిపై శాఖ పరమైన చర్యలు తప్పవని గట్టిగా హెచ్చరించారు. ఈ సమావేశంలో కడప డిప్యూటీ ఎక్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్ల, అసిస్టెంట్ ఇంజనీర్ రామలింగారెడ్డి జూనియర్ ఇంజనీర్లు ప్రవంతి, లావణ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: డాక్టర్ వై.వి రామమునిరెడ్డి గురువు చెన్నయ్య జ్ఞాపకార్థం స్థానిక ఎద్దుల వెంకట సుబ్బమ్మ బాలికోన్నత పాఠ శాలలోని ఉపాధ్యాయుడు నారపురెడ్డి రవికుమార్ల సత్కార కార్యక్రమం నిర్వహించారు.

పులివెందులలో వినాయక చవితి సందడి

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల పట్టణం లో శుక్రవారం వినాయక చవితి సందడి కనిపించింది. శనివారం చవితి వేడుకలను జరుపుకునేం దుకు మండపాలు తదితర ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రత్యేక మండపాలల్లో వినాయక ప్రతిమను నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనం తరం నిమజ్జనం చేయడం చవితి వేడుకల ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. ఈ సందర్భంగా గణేష్ పూజకు సామాగ్రి ప్రధానం. పూలు, చెరుకు గడలు, వెలగకాయలు తదితర పూజా సామాగ్రి ధరలు ఎలా ఉన్నా వాటిని కొనుగోలు చేయడంలో ప్రజలు ఏ మాత్రం వెను కాడలేదు. కిలో పూలు రూ.60నుంచి వంద రూపాయలు, చెరుకుగడ వంద రూపాయల చొప్పున విక్రయాలు సాగాయి. నిత్యా వసరాల ధరలకు అనుగుణం గా పూజా సామాగ్రి ధరలు పెరిగాయని. అయితే రవాణా ఖర్చులు కలిసి రావడంతో తమకు గిట్టుబాటు కావాలంటే వాటి ధరలను పెంచక తప్పలేదని వ్యాపారులు వెల్లడించారు.

సురేష్ కుమార్‌కు ఉత్తమ ఎన్ఎస్ఎస్ అవార్డు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కె యస్ ఆర్ ఎం ఇంజినీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగాధిపతి, మెకానికల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ సురేష్ కుమార్ ని రాష్ట్ర స్థాయి ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గా జేఎన్టీయూ అనంతపురం వారు సన్మానించారు. జేఎన్టీయూ పరిధిలోని ఇంజినీరింగ్ కాలేజ్ లోని అన్ని కాలేజెస్ లో డెమోక్రాట్ లివింగ్, సెల్ఫ్ లెస్ సర్వీసు టూ హ్యుమన్ బీఇంగ్ అనే నినాదంతో ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా కే ఎస్ ఆర్ ఎమ్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, ప్రిన్సిపల్ వి.ఎస్.ఎస్. మూర్తి, వైస్ ప్రిన్సిపల్, మెకానికల్ విభాగాధిపతి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జీ కృష్ణా రెడ్డి శాలువాతో సన్మానించారు.

నూర్‌బాషా సంఘం అధ్యక్షుడు రసూల్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-పులివెందుల: వైసీపీ సీనియర్ నేత, నూర్‌బాషా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఓటూరు రసూల్‌కు ఘన సన్మానం లభించింది. గతంలో కూడా రసూల్ దూదేకుల కార్పొరేషన్ చైర్మన్‌గా సేవ లు సమర్థవంతంగా నిర్వహించారు. ఈయన సేవలు రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి మరిన్ని విశిష్ట సేవలను సద్వినియోగం చేసుకోవడానికి వైసీపీ అధిష్ఠానం నూర్‌బాషా సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక చేసింది. ఈ క్రమంలో బాధ్యతలు చేపట్టిన రసూల్‌ను శుక్రవారం ముస్లి మైనార్టీ నాయకులు నూరుల్లాహ్ ఆధ్వర్యంలో దుశ్శాలువతో సత్కరించి పూలమాల తో ఘనంగా సన్మానించారు. రసూల్‌కు పదవినిచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిలకు నూరుల్లా కృతజ్ఞతలు తెలుపుకున్నారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ మసీదు ముత్తవల్లి హమీద్ నూర్ భాషా ప్రెసిడెంట్ ఫక్రుద్దీన్ మదిన జ్యువెలర్స్ ఖాదర్ బాషా ముస్లిం సోదరులు ఖలీల్ అహ్మద్ రోహిత్ చాందు కులాయప్ప డొనాల్డ్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - ఖాజీపేట : ఖాజీపేట మండల పరిధిలోని రంగాపురం - 1 అంగన్వాడి సెంటర్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టు భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.శుక్రవారం ఆమె మాట్లాడుతూ రంగాపురం - 1 అంగన్వాడి హెల్పర్ పోస్టు ఖాళీగా ఉందన్నారు. జనరల్ కేటగిరీకి చెందిన ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులను ఈనెల 17వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు మైదుకూరులోని ఐసిడిఎస్ కార్యాలయంలో అందజేయాలన్నారు.

అంగళ్లులో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-మదనపల్లె : కురబలకోట మండలం,అంగళ్లు బస్టాండ్ సర్కిల్ నందు అన్నక్యాంటీన్ ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.అంగళ్లులో పోలీస్ అవుట్ పోస్ట్ ఎదురుగా జాతీయ రహదారికి పడమరవైపు,జిల్లా సహకార బ్యాంకు ఎదురుగా ఉన్న కాళీ స్థలంలో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు ప్రభుత్వస్థలం అందుబాటులో ఉందని పేర్కొంటున్నారు.ప్రస్తుతం అ స్థలం ఆక్రమణకు గురైందని,కావున ఆ స్థలాన్ని ఖాళీ చేయించి పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని గట్టిగా వినబడుతోంది.నిత్యం కూలీలతో కిక్కిరిసే టమోటా మార్కెటుకు అందుబాటులో అంగళ్ళు బస్టాండులో ఏర్పాటు చేస్తే ప్రయాణీకులకు,కూలీలకు,రైతులకు,చిరు వ్యాపారులకు మేలు జరుగుతుందని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

మట్టి గణపతినే పూజిద్దాం

విశాలాంధ్ర-రాయచోటి : మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని రాయచోటి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రతిభ జూనియర్ కళాశాల మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలు ఉచితంగా చంద్రశేఖర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టితో తయారు చేసిన గణపతిని పూజించాలన్నారు. కార్యక్రమంలో మానవతా సంస్థ చైర్మన్ అరమాటి శివగంగ రెడ్డి శివ గంగిరెడ్డి, నాగ లత, సహదేవ రెడ్డి, అధ్యక్షులు ఖాదర్ బాషా, జయ చంద్రారెడ్డి, చింతం వెంకట రామిరెడ్డి, కళా వతి ఉమాదేవి భయ్యా రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సర్కిల్ ఇన్స్పె క్టర్ చంద్రశేఖర్ ను మానవతా సంస్థ సభ్యులు దృశ్యాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు.

డ్రైనేజీ వ్యవస్థ రూపురేఖలు మారుస్తాం

విశాలాంధ్ర-రాయచోటి : రాయచోటి మున్సిపాలిటీ లోని డ్రైనేజీ వ్యవస్థను రూపురేఖలు మారుస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే పట్టణం ప్రజలు డ్రైనేజీ వ్యవస్థతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇటీవలే ఓ మోస్తారుగా కురిసిన వర్షాలకు డ్రైనేజీ నీటితో బురదమయం అయిన మదనపల్లె రోడ్డును తెదేపా నేతలతో కలిసి ఆయన పరిశీలించారు. గత ప్రభుత్వం హయంలో రోడ్డు వేసే క్రమంలో డ్రైనేజీని ప్రణాళిక బద్ధంగా ఏర్పాటు చేయకపోవ దంతోనే ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్డు నిర్మాణంలో కొలతలు విషయంలో

కూడా అవినీతి జరిగిందని అక్కడి ప్రజలు వారి దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికైనా మంత్రి దృష్టికి తీసుకెళ్లి ఇక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని లక్ష్మీ ప్రసాద్‌రెడ్డిని కోరారు.

ఆల్బెండజాల్ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-రాయచోటి : రాయచోటి జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన (ఎన్‌డిడి) ప్రోగ్రాం యొక్క ఆల్ బెండజోల్ 400 మీ.గ్రా. మాత్రలు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండయ్య వారి ఆదేశానుసారం వారి పర్యవేక్షణలో పంపిణీ చేయడం జరిగింది. ఈనెల 17వ తేదీన నిర్వహించబోవు "జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం" పై ఇప్పటికే జిల్లా స్థాయిలో అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఆర్‌బిఎస్‌కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ శివప్రతాప్ నాయక్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కొరకు, రక్తహీనత లేని సమాజ స్థాపనకు ప్రతీ సంవత్సరంలో రెండు దఫాలు డీ వార్మింగ్ డే కార్యక్రమంలో భాగంగా అల్బెండజోల్ 400 మీ.గ్రా మాత్రలు రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా పిల్లలు అందరికీ ఉచితంగానే అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో, అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమ అధికారి డాక్టర్ శివప్రతాప్, డిఈఓ (ఆర్‌బిఎస్‌కే) వీరనరసింహులు, మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-రాయచోటి : విఘ్నాలు తొలిగి విజయాలు చేకూరాలని వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు, అన్ని శాఖల అధికారులకు, మీడియా మిత్రులకు వినాయక చవితి శుభాకాం క్షలు తెలియజేశారు. ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగి పోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు.

నందమూరి వంశ నట వారసుడు మోక్షజ్ఞ

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : తాత తండ్రి ఆశయ సాధకుడిగా నందమూరి వంశ నట వారసుడు మోక్షజ్ఞ ఎదగాలని ఉమ్మడి కడప జిల్లా బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడు పోతుగంటి పీరయ్య అన్నారు. శుక్రవారం నందమూరి మోక్షజ్ఞ పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్నామని తెలిపారు. నగరంలోని నిరాశ్రయుల వసతి గృహం నందు భారీ కేక్ కటింగ్,బట్టలు, సబ్బులు, అన్నదాన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగన్ మోహన్ రెడ్డి,ఇబ్రహీం,సుధాకర్,వెంకట రమణ, ఖాసీం, గంగన్న, జయకుమార్, గిరి,మురళి, వస్నూరయ్య,విక్రమ్ ,టైలర్ రమణ పాల్గొన్నారు.

వరద బాధితులకు సేవ కార్యక్రమాలు

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వరద బాధితులకు తమ వంతు సహాయ సహకారాలు అందించామని ఏపీ ఎన్డీఏ ముస్లిం జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరిపుల్లా తెలిపారు. విజయవాడలోని ఇబ్రహీం పట్నంలో వరద ముంపు వాసులకు బ్రెడ్లు,పాలు, ప్రభుత్వ మెడికల్ కిట్లను అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విజయవాడ లో తుఫాన్ ప్రభావంతో కురిసిన అకాల వర్షాలకు ప్రజలు భోజనాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నరన్నారు. విజయవాడ వరద ముంపు వాసుల కోసం యావత్తు ప్రజలు సంఘ సేవకులు వివిధ రాజకీయ పార్టీలకు అతీతంగాముందుకు వచ్చి ఆదుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో కళ్యాణ్, బాబ్జి, ఖాదర్ ఆరిఫ్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : కడప నగరం లోని గురుకుల్ విద్యాపీట్ స్కూల్ నందు ఘనంగా వినాయక చవితి వేడుకలు నిర్వ హించారని స్కూల్ డైరెక్టర్ వీర కుమారి తెలిపారు. శుక్రవారం వినాయక చవితి ముందస్తు వేడుకలను విద్యార్థిని విద్యార్థులు ఉపా ధ్యాయులు కలిసి నిర్వహించడం జరిగిందని తెలిపారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన వినాయకునికి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పాఠశాల సి.యిఓ., ఎ.ఎల్. వివేకానంద ప్రిన్సిపాల్ మునిచంద్ర, వైస్ ప్రిన్సిపాల్ నరసింహ పాల్గొన్నారు.

ఆక్రమణ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

విశాలాంధ్ర - బద్వేలు : స్థానిక పట్టణ పరిధిలోని ఆక్రమణకు గురైనటువంటి భూములన్నిటిని రెవెన్యూ వాళ్లు స్వాధీన పరచుకొని వికలాంగులకు మూడు సెంట్లు నుండి ఐదు సెంట్ల వరకు ఇంటి స్థలం కేటాయించడంతోపాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని వికలాంగుల హక్కుల రాష్ట్ర సమితి రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో చుట్టూ ఉన్న ప్రభుత్వ భూమిని భూకబ్జాదారులు స్వాధీన పరుచు కొని సొమ్ము చేసుకొని హుందాగా తిరుగుతా ఉంటే ప్రభుత్వం మరి ఏం చేసిందని ప్రశ్నించారు భూమిని విడిపించడం మరియు ప్రత్యేక బోర్డులను ఏర్పాటు చేసి భూమిని కాపాడటం రెవెన్యూ బాధ్యత కాదా అన్నారు మరి కాపాడినటువంటి భూమిని పేదలైన బడుగు బలహీన వర్గాలకు వికలాంగులకు ముఖ్యంగా ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధ్యక్షులు బాలరాజు, చింతకుంట రఫీ, నాగమణి, సలహాదారులు మురళి తదితరులు పాల్గొన్నారు.

కుక్కలు పట్టించడంలో పంచాయితీ అధికారుల కక్కుర్తి

విశాలాంధ్ర–వేంపల్లి: వేంపల్లి పట్టణంలో కుక్కలను పట్టించడంలో అధికారులు కక్కుర్తి స్పష్టం గా కనుపడుతోందని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు.శుక్రవారం నాడు ఆయన వేంపల్లి లో మాట్లాడుతూ వేంపల్లి పంచాయితీ ఈఓ 100 లోపు కుక్కలు పట్టించి దాదాపు 300ల పై చిలుకు కుక్కలు పట్టించాం అని బిల్లులు చేసుకున్నా రని అన్నారు. ఇది కుక్కల మాటున కుంభకోణం అని అన్నారు. ఐతే ఆయన అన్ని కుక్కలను పట్టిస్తే మరి వీధుల్లో స్వైర విహారం చేసే కుక్కల మాటేమిటి అని ప్రశ్నించారు.ఈ రోజు వేంపల్లి లో 6మంది వ్యక్తులు కుక్కల దాడిలో గాయ పడ్డారని చెప్పారు. దీనికి ఈఓ గారు సమాధానం చెప్పాలని అని అన్నారు. ఆయనకు ఇష్టమొచ్చినట్లు సిబ్బందిని నియ మించు కోవడం, ఆయన గారికి పన్నులు వేయడం లో వున్న శ్రద్ధ ప్రజలకు కల్పిం చాల్సిన వసతులపై లేదని అన్నారు.ఓ పక్క గ్రామంలో ఆవులు విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజలకు, వాహనదారులు ఇబ్బందులు పడతావుంటే ఆయన మాత్రం చోద్యం చూడడం ఎంతవరకు సమంజసమో చెప్పాలని అన్నారు. ప్రజలు కట్టే పన్నులతో జీతాలు తీసు కుంటూ ప్రజలు పడుతున్న ఇబ్బందుల పై దృష్టి సారించకపోవడం దారుణమని అన్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు వేంపల్లి గ్రామ పంచాయితీ పై శ్రద్ధ పెట్టి ప్రజలను కుక్కల బారి నుండి కాపాడాలని కోరారు.

కృష్ణా జలాలకు ఎమ్మెల్యే జలహారతి

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు ఎర్ర చెరువు నిండిన సందర్భంగా పూజలు నిర్వహించి జల హారతి ఇచ్చిన ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ శాశ్వత జీవో ఉన్నప్పటికీ ఎర్ర చెరువుకు నీటిని నింపడంలో గత ప్రభుత్వం పాలకుల నిర్లక్ష్యం వల్ల మైదుకూరు మున్సిపాలిటీలో తాగునీటికీ కూడా ఇబ్బంది ఏర్పడింది. చెరువును నింపాలని కోరినా లెక్క చేయలేదు అందువల్లే తీవ్ర త్రాగునీటి సమస్య తలెత్తింది. ప్రజలకు తాగునీటి ప్రధానమని ఆరు చెరువులకు నీటిని నింపేలా శాశ్వత జీవో తెచ్చాను. నీటి ఎద్దడి ఇక్కట్లను అధిగమించడానికి ఎర్ర చెరువుకు సంవత్సరంలో రెండు పర్యాయాలు నీటిని నింపుతామని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే మైదుకూరులో వంకలపై ఇల్లు నిర్మించిన వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటాము గత ప్రభుత్వం చెరువులలో లక్షల రూపాయల ముడుపులు తీసుకుని మట్టిని తరలించింది.మట్టిని తరలించడం వల్ల చెరువులలో నీరు నిలవడం లేదని మట్టి తీయడం వల్ల పూడిక పోవడంతో నీళ్లు నిలవడం లేదని చెరువులలో మట్టిని తీయకుండా చర్యలు తీసుకుంటామనిఅన్నారు. ఈ సమావేశంలో తెలుగంగ ఏఈ నాగిరెడ్డి ఇరిగేషన్ అధికారులు, దాసరి బాబు,ధనపాల జగన్ ఏ. పి. రవీంద్ర , బి ఎన్ శీను, ప్రభాకర్ యాదవ్, ఆకుల కృష్ణయ్య, మాదం రమణ, గుండం రాజు, చీకిరి వెంకటసుబ్బయ్య, పుట్టించిగారి ఎరుకలయ్య, కోన సుబ్బారావు, లక్ష్మీనారాయణ, ప్రతాప్ నాయుడు, కూశెట్టి పెంచలయ్య, టిడిపి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలు పంపిణీ

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: పట్టణంలోని మైదు కూరు రోడ్డులో గల సీఎంఆర్ షాపింగ్ మాల్ యాజమాన్యం వినాయక చవితి పండుగను పురస్క రించుకొని శనివారం ఉదయం కాలుష్య రహిత గణపతి విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ డీఈ దస్తగిరి, షాపింగ్ మాల్ మేనేజర్ మహేష్, అసిస్టెంట్ మేనేజర్ సురేష్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కాలుష్య రహిత విగ్రహాలను ప్రతి ఒక్కరు కొనుగోలు చేయాలని, విగ్రహాలు కరిగి పోయిన తర్వాత తాము ఇచ్చిన మట్టిలోనే చిన్న మొక్క బయటకు వస్తుందన్నారు. ఆ మొక్కను ప్రజలు తమ ఇళ్లలో పెంచుకోవచ్చు అన్నారు. పట్టణంలోని ప్రజలందరికి ఉచిత మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తామని, ప్రతి ఒక్కరు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మిట్స్‌లో వినాయక మట్టి విగ్రహ తయారీ పోటీలు

విశాలాంధ్ర–మదనపల్లె:– మదనపల్లె ఇన్స్టిట్యూ ట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్, మదనపల్లె కళాశాల నందు మిట్స్ సోషల్ రెస్పాన్సిబుల్ క్లబ్ వారు కళాశాల నందు వినాయక మట్టి విగ్రహ తయారీ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమములో విద్యార్థులు ఎంతో ఆసక్తిగా మట్టి విగ్రహ తయారీ పోటీలలో పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ హిందువులు ఎంతో ఘనంగా నిర్వహిం చుకునే పండుగల్లో వినాయక చవితి కూడా ఒకటి అని, వినాయక చవితి వచ్చిందంటే వీధులు, వాడలు అన్నీ గణేష్ మండపాలతో నిండిపోతుంది అని అన్నారు. బొజ్జ గణపయ్యతో నగరాలన్నీ కళకళలాడు తూ ఉంటాయి. మట్టి వినయాకుడితో అయితే కాలు ష్యం అనే ప్రశ్నే వుండదు అని అన్నారు. అందువల్ల మట్టి వినాయకుడిని పూజించడం మనకీ మంచిది, పర్యావరణానికీ మంచిది. పర్యావరణాన్ని ప్రేమించే వినాయకుడు కూడా తనను మట్టితో చేసేవా రినే ఇష్ట పడతాడు అని అన్నారు. విద్యార్థులు తయారుచేసిన మట్టి విగ్రహాలను పరిశీలించి బహుమతులను కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా అందించారు. కార్యక్రమం లో కళాశాల ఎం.ఎస్.ఆర్ క్లబ్ కో –ఆర్డినేటర్ షాఈజ్ అహమ్మద్, మ్యాథ్స్ విభాగాధిపతి డాక్టర్ రమేష్ రెడ్డి, ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ సమీనా, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ పవన్ కుమార్ లు పాల్గొన్నారు

ఎమ్మెల్యే ఆదిమూలంను వెంటనే అరెస్టు చేయాలి

విశాలాంధ్ర–మదనపల్లె : సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కన్వీనర్ ఎం. భాగ్యమ్మ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె శుక్రవారం మీడియా తో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తన గెలుపు కోసం కష్టపడి పనిచేసిన మహిళపై అత్యాచారానికి ఒడి కట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రభుత్వం వెంటనే చర్య తీసుకుని ఇలాంటి ఎమ్మెల్యే ను బర్తరఫ్ చేసి బాధిత మహిళకు రక్షణ కల్పించాలన్నారు. ప్రజాప్రతినిధులుగా అధికార పార్టీలో ఇలాంటి నీచమైన పనులు చేయడాన్ని సిగ్గు చేటుగా అభివర్ణించారు. ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండాలంటే ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సభ్యులు ఎస్ రెడ్డి ప్రసన్న, ఎం గాయత్రి, రేవతి, పి భాను, జి జానకి లు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర– రామాపురం: కర్నూలు– చిత్తూ రు 40వ జాతీయ రహదారి లోని రామా పురం మండలం గువ్వల చెరువు ఘాట్ లో ఉన్న శివాలయం సమీపం లో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కూటర్ కారు ఢీకొని స్కూటీ లిస్టు రెడ్డి పీర్ (24)అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు దు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు. గువ్వలచెరువు చెందిన రెడ్డి పీర్ సాయంత్రం స్కూటీలో ఘాట్ పైకి వెళుతుండగా శివాల యం వద్దకు రాగానే కడప వైపు నుండి వస్తున్న కారు స్కూటర్ను ఢీకొనడంతో స్కూటీ పై వెళుతున్న రెడ్డి పీర్ అక్కడి కక్కడ దుర్మరణం పాల్యాడు. కారు డ్రైవర్ పరారా య్యాడు సమాచారం తెలుసు కున్న పోలీసు లు సంఘటన స్థలానికి వెళ్లి ట్రాఫిక్ అంత రాయం లేకుండా చేశారు. పోస్టుమార్టం నిమి త్తం శవాన్ని శవ పరీక్ష కై లక్కిరెడ్డి పల్లి ప్రభు త్వ ఆసుపత్రికి తరలించి ఈ మేర కు కేసు దర్యాప్తు చేస్తు న్నట్టు ఆయన ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు.

విగ్రహాలను దారికి అడ్డంగా పెట్టొద్దు: సీఐ

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేలు రూరల్ పరిధిలోని గ్రామాలలో వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసే విగ్రహాలు గ్రామాలలో ప్రజలకు ఆటంకం కలగకుండా దారికి అడ్డంగా పెట్టకూడదని, గ్రామాలలో ఏలాంటి గొడవలకు ఆస్కారం లేకుండా వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, అలాగే పండుగ ప్రారంభమైన దగ్గర నుండి నిమజ్జనం వరకు డీజే లకు పర్మిషన్ లేదని ఎవరైనా అతిక్రమించి పెట్టినచో కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు కావున ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనల మేరకు నడుచుకోవాలని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం యాదవ్ తెలిపారు ఈ కార్యక్రమంలో బద్వేల్ రూరల్ ఎస్సై శ్రీకాంత్, బి కోడూరు ఎస్సై రాజు, ఏఎస్ఐ రాజశేఖర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

వాడివేడిగా..ఉపాధి హామీ ప్రజావేదిక !

సామాజిక తనిఖీలో సిబ్బందిపై అసహనం- పొంతన లేని సమాధానాలపై ఏపీడీ అసంతృప్తి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల మండలంలోని 17 పంచాయతీల్లో జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులకు సంబందించి స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన సామా జిక తనిఖీ ప్రజావేదిక వాడివేడిగా సాగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఏపీడీ నాగరత్నమ్మ తొలుత సంబంధిత రికార్డు లను పరిశీలిస్తూ అందులో నమోదు చేసిన వివరాలపై ప్రశ్నలు సంధించారు. కొన్ని గ్రామాలకు సంబందించి రికార్డుల నమోదు ప్రక్రియ సక్ర మంగా లేదని తీవ్ర అసహనం, అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమయంలో ఓ సమాచారానికి సంబందించిన పత్రాల కోసం సిబ్బంది, ఉద్యోగులు వెతికేందుకు ప్రయత్నించగా పనితీరు ఎలా ఉందో చెప్పేందుకు ఇదే నిదర్శనమని అన్ని సిద్ధం చేసుకొని రావాల్సి ఉన్నప్పటికీ వివాహానికి హాజరైనట్లు ఉందని ఏపీడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని గ్రామాల రికార్డులలోని పలు అంశాలపై ఆమె అడిగిన పలు ప్రశ్నలకు సంబందిత సిబ్బంది నుంచి సమాధానం రాకపోవడం గమనార్హం. ఇంకొందరు సిబ్బంది నుంచి వచ్చిన సమాధానాలపై ఆమె అసంతృప్తిని వ్యక్తం చేశారు. కొన్ని గ్రామాల్లో పనులకు కూలీలు హాజరుకా నప్పటికీ వారు హాజరైనట్లు గణాం కాలు సృష్టించడంపై ఆమె మండి పడ్డారు. సదరు సిబ్బంది ఏదో చెప్పేందుకు ప్రయత్నించగా ఏపీడీ వారించారు. ఓ గ్రామానికి చెందిన రికార్డుల్లో దిద్దుబాట్లు కనిపించడంతో ఆమె ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తంగా ఈ సభలో సంబందిత సిబ్బంది పొంతన లేని సమాధానాలతో జిల్లా అధికారుల్లో అసంతృప్తి మిగిల్చిందని చెప్పవచ్చు. సుమారు రూ.7.39కోట్ల మేర పనులు చేపట్టగా కూలీల వేతనాల కోసం రూ.3.28కోట్లు, మెటీరియల్‌కు రూ.4.11 కోట్లు ఖర్చు చేసినట్లు చూపించారు. ఈ కార్యక్రమంలో క్వాసి విజయభాస్కర్, ఏపీడీ నాగమల్లేశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో భాగ్యలక్ష్మీ, ఎస్ఆర్‌పి కన్నారెడ్డి, ఏపీఓలు గంగాభవానీ, నాగసులోచన, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వరదసహాయాన్ని ప్రచారానికి వాడుకోవడం సరికాదు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వరద బాధితులకు కడప నగర పాలక సంస్థ తనవంతుగా అందిస్తున్న తోడ్పాటును కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి తన ప్రచారానికి ఉపయోగించు కోడం తగదని. టీటీడీ బోర్డు మాజీ మెంబర్ యానాద య్య. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మాజీ మెంబర్ పాకా సురేష్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వినోద్‌కుమార్, తెలి పారు. శుక్రవారం ఈ మేరకు కడప నగరంలోని వైసిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం కడప నగర పాలక సంస్థ నిధులతో వాటర్ ప్యాకెట్లు, బాటిళ్లు, బిస్కెట్లు, పాల ప్యాకెట్లు,బ్రెడ్లు తదితర నిత్యావసర వస్తువులు తరలిం చారని తెలిపారు. అయితే ఎమ్మెల్యే మాధవి రెడ్డి అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లుగా నగర పాలకసంస్థ వస్తు సామాగ్రి లారీపై ఎమ్మెల్యే మాధవీరెడ్డి, టీడీపీ నేత శ్రీనివాసులురెడ్డి ఫోటోతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం అభ్యంతకర మన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, ఆమె భర్త ఇలాంటి నిబంధనలకు విరుద్ధమైన కార్యక్రమా లు నిర్వహించ రాదని వారు సూచించారు. ఈ సమావేశం లో వైసీపీ నేత లు, కార్పొరేటర్లు, మల్లికార్జున, కిరణ్, రామ లక్ష్మణ్‌రెడ్డి, , బాలస్వామి రెడ్డి సుబ్బ రాయుడు, పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలనే పూజిద్దాం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మట్టి విగ్రహాలను ఉపయోగించి పర్యావ రణా న్ని పరిరక్షించాలని వైసీపీ జిల్లా అధ్యక్షు లు రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాష, నగర మేయర్ సురేష్ బాబు పిలుపు నిచ్చారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కడప నగరం 23వ డివిజన్ కార్పొరేటర్ తుంగా విజయలక్ష్మి, వైసీపీ ఇన్‌ఛార్జి ఐస్ క్రీం రవిల ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ తమ బాధ్యతగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐస్ క్రీం రవి , పులి సునీల్ కుమార్, టీపీ. వెంకట సుబ్బమ్మ, సునీత, పలువురు వైసీపీ నేతలు, కార్పొరేటర్లు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

డిప్లమా విద్యార్థులకు ఇంజనీరింగ్‌లో చేరే అవకాశం కల్పించాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: యూనివర్సిటీ క్యాంపస్‌లలో లేట్రర్ ఎంట్రీ డిప్లమా విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్ రూపంలో ఇంజనీరింగ్ కళాశాలలో చేరే అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ గంజికుంట నాగరాజు ఆధ్వర్యంలో యోగి వేమన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సి పల్ జయరాం రెడ్డికు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంజికుంట నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ కళాశాల మాదిరి గానే గవర్న మెంట్ ఇంజనీరింగ్ కళాశాలలో కూడ ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసే విధంగా స్పాట్ అడ్మిషన్లు నిర్వహిం చాలన్నారు. స్పందించిన వీసి, ప్రిన్సిపల్ తక్షణమే సంబంధిత అధికారులతో చర్చించి క్యాంపస్‌లో ఖాళీగా ఉన్న సీట్లను ఫుల్ ఫిల్ చేసే విధంగా కమిటీ వేసి లేట్రల్ ఎంట్రీ డిప్లమా విద్యార్థులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగరాజు తో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సుబ్బరాయు డు, హరిబాబు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కుంగిన భూమిని పరిశీలించిన వైవీయూ విద్యార్థులు

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం జియాలజీ, ఎర్త్ సైన్స్ అధ్యాపకులు విద్యార్థులు దువ్వూరు మండలం రామాపురం వ్యవసాయ భూమిని సందర్శించారు. రైతు మానుకొండ వెంకట శివ వ్యవసాయ భూమిలో సుమారుగా 15 అడుగుల లోతు మేర భూమి కుంగిపోయిన ప్రాంతాన్ని పరిశీలించారు. కారణాలను శాస్త్రీయంగా అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా జియాలజీ శాఖ సహ ఆచార్యులు డాక్టర్ శ్రీనివాస గౌడ్ మాట్లాడుతూ సున్నపు రాతి పొరలు భూగర్భంలో జరిపిన చర్య ఫలితంగా భూమి కుంగిపోయిందని గుర్తించామన్నారు. ఐదేళ్ల కిందట కూడా ఇదే ప్రాంత సమీపంలో సింక్ హోల్స్ ఏర్పడినట్లు కనుగొన్నామన్నారు. భవిష్యత్తులో కూడా ఈ ప్రాంతంలోని భూమిలో సింక్ హోల్స్ ఏర్పడడానికి అవకాశం ఉందని తెలిపారు. క్షేత్రస్థాయి పర్యటనలో ఎకడమిక్ కన్సల్టెంట్లు డాక్టర్ సిద్దిరాజు, శశి కుమార్ నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ క్యాడెట్లకు మంచి అవకాశాలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఎన్.సి.సి క్యాడెట్లకు విద్యా, ఉద్యోగా ల లో అద్భుతమైన అవకా శాలు ఉన్నాయని 30 ఆం ధ్రా బెటాలియన్ కమాం డింగ్ అధికారి కల్నల్ సూర్యనారాయణ మూర్తి అన్నారు. కడప నగరంలోని తెలుగు గంగ కాలనీలో సెప్టెంబర్ 5వ తేదీ నుండి 14వ తేదీ వరకు నిర్వహిస్తున్న కంబైండ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ (సి.ఏ.టి.సి)లో భాగంగా ప్రారంభోపన్యాసం చేశారు. ఇందులో భాగంగా కమాండింగ్ అధికారి కల్నల్ సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ఎన్.సి.సి. 'సి' సర్టిఫికెట్ పూర్తి చేసిన క్యాడెట్లకు త్రివిధ దళాలలో నేరుగా ఆఫీసర్ స్థాయి ఉద్యోగాలలో స్థిరపడే అవకాశం ఉందని దీనికి అవసరమైన శిక్షణను కూడా అందించడం జరుగుతుందన్నారు. . ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమాండెంట్ లెఫ్టినెంట్ నీలయ్య, ఎన్.సి.సి అధికారులు లెఫ్టినెంట్ మహేష్, శివరాం, గంగాధర్ పరేడ్ శిక్షకులు సుబేదార్ మేజర్ అనిల్, సి.ఎల్.ఎన్. రెడ్డి, కొండారెడ్డి, బస్నెట్ ఆఫీస్ సిబ్బంది సూపరెంటెంట్ సరస్వతి, డేవిడ్, ఉమా, ప్రియ, జయసుధ జూనియర్ అసిస్టెంట్ రాజగోపాల్ రెడ్డి, శివ ప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా బాలాలయం పూజలకు అంకురార్పణ

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఆంధ్ర భద్రాద్రిగా విరాజిల్లుతున్న ఒంటి మిట్ట కోదండ రామాలయంలో వేదమంత్రాల మధ్య బాలాలయం విగ్రహాలకు ప్రతిష్టకు అంకురార్పణ శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. రెండు నెలల పాటు గర్భాలయం గోపురాలు నవీకరణ పనులు చేపట్టనున్నారు. కాగా బాలాలయం ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో గర్భాలయంలోకి భక్తులను భక్తుల ప్రవేశాలను నిలిపివేయనున్నారు. నూతన శిల్పాలను ఆలయంలోని పాత కళ్యాణ మండపంలో బాలాల యంలో ప్రాణప్రతిష్ట చేయనున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారి హనుమంతు, ఆలయ పూజారులు వీణ రాఘవాచార్యులు, శ్రావణ్ పవన్ కుమార్, మనోజ్ కుమారులు పాల్గొన్నారు.

వడ్డేపల్లి కృష్ణమూర్తి మృతికి సంతాపం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రసిద్ధ సినీ గేయ రచయిత వడ్డేపల్లి కృష్ణ(76) మరణం సాహితీ రంగానికి తీరని లోటని జింకా సుబ్రమణ్యం ఒక ప్రకటనలో సంతాపం ప్రకటించారు. వడ్డేపల్లి కృష్ణ సినీ రంగంలో ప్రవేశిం చి పెద్దరికం, భైరవద్వీపం, సొగ్గాడే చిన్ని నాయన లాంటి ఎన్నో హిట్ చిత్రాలకు పాటలు రాయ డమే కాక దర్శకత్వం వహించారన్నారు. కరోనా సమయం లో బలగం సినిమాలో నటుడుగా రాణించారని, పది వేల లలిత గీతలను పరిశీలించి పీహెచ్‌డీ పట్టా పొందారు. డాక్టర్ సి.నారాయణ రెడ్డి వంటి ప్రముఖులతో ప్రశంసలు పొం దార ని, ప్రముఖ దర్శకుడు రాఘవేం ద్ర రావు చేసిన టీవీ సీరియల్‌కు పాటల రచయితగా పనిచేశాడని అన్నారు. వడ్డేపల్లి కృష్ణ చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా పాట రచన ద్వారా ఉభయ రాష్ట్రాలలో ప్రసిద్ధుడు. 2006లో ప్రొద్దుటూరు పద్మశాలీ అభ్యుదయ సంఘం వారిచే ఘన సన్మానం పొందారని అన్నారు. వడ్డేపల్లి కృష్ణ మరణవార్త తనకెంతో బాధ కలిగిం చిందని, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

మట్టి గణేష్ విగ్రహాల పంపిణీ

విశాలాంధ్ర -సుండుపల్లి: మానవతా సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణానికి హాని లేకుండా మట్టి వినాయక విగ్రహాలను శుక్రవారం సాయంత్రం ఐదు గంటల నుండి మండల ప్రాథమిక పాఠశాల సుండుపల్లిలో ఉచితం గా గ్రామ ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ అధ్యక్షులు మహబూబ్ బాషా కార్య దర్శి హరికుమార్ తో పాటు సీనియర్ సభ్యులు డైరెక్టర్ అయినటువంటి రవీంద్ర నాథ్ రెడ్డి. భీమ్లా నాయక్, అమ్మనాయక్ నాగేశ్వర నరసింహ సూరి పాల్గొన్నారు.

ఫ్రైడేడ్రైడే ద్వారా దోమలు నియంత్రణ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : బి. కోడూరు మండలం, బి. కోడూరు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలోని, తంగేడుపల్లి, ప్రభలవీడు సచివాలయాల పరిధిలో "ఫ్రై డే డ్రై డే" కార్యక్రమం, టి. నరసింహ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్, పోరుమామిళ్ల,నిర్వహించడం జరిగింది. దోమల ద్వారా వచ్చు జ్వరాలు, ముఖ్యంగా, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదడు వాపు జ్వరము, పచ్చ జ్వరము, మొదలగునవి రాకుండా ఉండా లంటే, ముందు దోమలను మనందరమూ కలసి కృషి చేస్తేనే నియంత్రణ చేయగల మని ప్రతి కుటుంబం ప్రతి శుక్రవారం, ఫ్రై డే డ్రై డే, పాటిస్తే, దోమలను, గ్రుడ్డు లార్వా, ప్యూపా, దశలోనే చంపి వేయగలు గుతామన్నారు. ఈ కార్యక్ర మంలో ఏఎన్ ఎం హైమావతి, రోహిణి, ఆశాలు రామలక్ష్మి, భాగ్యలక్ష్మి, పాల్గొన్నారు.

గొప్ప మనసు చాటుకున్న పందిళ్ళపల్లి గ్రామస్తులు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ఇటీవల విజయ వాడలో వరద ఉధృతి వల్ల ఎన్నో కుటుం బాలు రోడ్ల బారిన పడిన విషయం విధితమే. వరద బాధితుల సహాయార్థం మండలంలోని పందిళ్ళపల్లి మండల పరిషత్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు శు క్రవారం గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి 7,515 రూపాయలను సేకరించి ముఖ్య మంత్రి రిలీఫ్ ఫండ్ కు డిడి రూపంలో జమచేసిన డిడిని పాఠశాల ప్రధానోపాధ్యా యులు బాలరాజు మండల విద్యాశాఖ అధికారి వెంకటసుబ్బయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ బాబు గంగాధర నాగార్జున పద్మావతి సుజాత ,విద్యార్థులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర –సుండుపల్లి: గ్రామాలలో ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ డాక్టర్ పి వలి భాష శుక్రవారం పేర్కొన్నారు రమనేని పాలెం భాగం పల్లె పంచాయతీలో మీకు తెలుసా..? అనే నినాదంతో హెచ్ ఐ వి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం వైద్య సిబ్బందితో కలిసి ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం సహకారంతో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో హెచ్ఐవి/ ఎయిడ్స్ మరియు సుఖ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమా న్ని చేపట్టారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ పి,యస్ వల్లి అహసానుల్లాహ్, రాజు, పాల్గొన్నారు.

..జంతర్ మంతర్

(మొదటి పేజీ తరువాయి) నిరాశకు గురయ్యారు. అయితే పరిపాలన విభాగంలో పనిచేసే ఆఫీస్ సూపరింటెండెంట్లు ముగ్గురు ఉన్నారు, ఆరోగ్యశ్రీ విభాగం చూసే సీనియర్ అసిస్టెంట్ ఒకరు ఉన్నారు.ఆరోగ్యశ్రీ విభాగం చూసే సీనియర్ అసిస్టెంట్ కి గవర్నమెంట్ నుంచి ఆరోగ్యశ్రీ డబ్బులు 50,000 రూపాయలు అమౌంట్ పడింది. పరిపాలన విభాగంలో పని చేసే ముగ్గురు ఆఫీస్ సూపరింటెండెంట్లకు దాదాపు ఒక్కొక్కరికి 40 వేల రూపాయలు అమౌంట్ పడ్డాయి. ఈ విధంగా కష్టపడే వారికి డబ్బులు పడలేదని ఆరోగ్యశ్రీ విభాగంలోని పేషెంట్లను చూసే డాక్టర్లు మరియు క్రింది స్థాయి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తూ పరిపాల విభాగం ఉన్నతాధి. కారిని ప్రశ్నించగా నాకు సంబంధం లేదన్నారు. డాక్టర్లకు సంబంధించి మెడికల్ సూపరింటెండెంట్ చూసుకుంటారని, స్టాఫ్ నర్సులు గ్రేడ్-1 నర్సింగ్ సూపరింటెండెంట్ చూసుకుం టారని పేర్కొన్నారు. గతంలో రిమ్స్ లో ఆరోగ్యశ్రీ ఇన్చార్జిగా పనిచేసిన ఉన్నతాధికారి డాక్టర్ ను వివరణ కోరగా గతంలో ఎప్పుడు పరిపాలన విభాగంలో పనిచేసే సిబ్బందికి ఇంత అధిక మొత్తంలో అమౌంట్ వేయ లేదని పేర్కొన్నారు. వీటి మీద రిమ్స్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవిని చరవాణి ద్వారా వివరణ కోరడానికి ప్రయత్నించగా ఆ అధికారి అందుబాటులోకి రాలేదు.

ప్రకృతి వనరుల ఛిద్రం

(మొదటి పేజీ తరువాయి) కదా అని తక్కువ అంచనా వేస్తే పొరపాటే. ఆ మట్టితోనే లక్షల రూపాయల ఆదాయం గడిస్తున్నారు. అధికారుల వైఫల్యం కారణంగా విలువైన గుట్టలు మాయమవు తున్నాయి. అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఎర్రమట్టిని తవ్వుకు పోతున్నా అడిగేవారు లేరు. ప్రభుత్వ ఆస్తి అన్యాక్రాంతమవుతోందని గ్రామీణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి వనరులను ధ్వంసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు లేకపోవడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాటలా కొన సాగుతోంది. ఈ వ్యవహారంలో విపక్ష వైసీపీకి చెందిన పలువురు కీలకపాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఎర్రగుంట్ల, కమలాపురం మండలాల సరిహద్దులో కొనసాగుతున్న ఎర్రమట్టి, గ్రావెల్, సుద్దమట్టి దందాపై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకుపోవడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, జమ్మలమడుగు, కమలాపురం ఎమ్మెల్యేలు చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, పుత్తా చైతన్యకుమార్ రెడ్డిలకు కొందరు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఇక్కడి అధికారులు చోద్యం చూడడం మినహా ఎలాంటి చర్యలకు ఉపక్రమించకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ పాలకులు, ఉన్నతాధికారుల దృష్టికి ఈ వ్యవహారం వెళ్లింది.

అతావుల్లాకు పదోన్నతి...

విశాలాంధ్ర –కడప : వైద్య మరియు ఆరోగ్యశాఖ ప్రాంతీయ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న వై. అతావుల్లాకు ఆఫీస్ సూపరిండెంట్ గా పదోన్నతి లభించింది. ఈయన గడిచిన మూడేళ్లుగా సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. తాజాగా తిరుపతి శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజ్ ఆఫీస్ సూపరింటెండెంట్‌గా పదోన్నతి లభించింది. కార్యాలయ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ వై. శ్రీనివాసులు,డిప్యూటీ డైరెక్టర్ భక్తవత్సలం, సూపరింటెండెంట్ గోపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు బత్తినయ్య,రవికుమార్ అతావుల్లాకు అభినందనలు తెలిపారు.

గణపతి ఉత్సవాలతో రద్దీగా మారిన టౌన్

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : గణపతి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం కోడూరు టౌన్ లోని ప్రతి దుకాణం వద్ద రద్దీ ఏర్పడింది. టౌన్‌తో పాటు గ్రామీణ ప్రాంతాలలో వినాయక విగ్రహాలను ఏర్పాటుకు సిద్ధం చేశారు. పూజా కార్యక్రమంతో వినాయక విగ్రహాలను ప్రారంబించనున్నారు. వినాయక విగ్రహాలు పెరగడంతో వినాయక స్వామి సామాగ్రి ధరలకు రెక్కలు వచ్చాయి. అయినా ప్రజలు ఎగబడ్డారు. వినాయక పండుగను సాకుగా చూపి వ్యాపారులు ప్రజలను దోచుకున్నా రు. టౌన్ లో ఏర్పడిన ట్రాఫిక్ తో ప్రజలు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించడంలో పోలీసులు విఫలమయ్యారని స్థానికులు విమర్శించారు. వినాయక విగ్రహాల దగ్గర నుంచి నిత్యావసర వస్తువుల ధరల ను అదుపు చేయాల్సిన అదికారులు చేతులెత్తేశారు. ధరలను పట్టించుకొనే నాథుడు లేడు. దీంతో వ్యాపారులు ఇష్టానుసారం గా విక్రయాలు కొనసాగించారు. ప్రజలు నిలువు దోపిడికి గురయ్యారు. వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని పోలీసులు చెప్పినా స్థానికులు వినకుండా కొన్ని ప్రాంతాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర –మైలవరం : మండలంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నా మని మండల అభివృద్ధి అధికారిని శంషాద్ భాను తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన మైల వరంలోని మండల అభివృద్ధి కార్యాలయం లో మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ వికలాంగుల సమస్యలపై వెంటనే చర్యలు తీసుకుం టామని ఎవరికైనా వికలాంగులకు సంబంధించిన పరికరాలు కావాలంటే మండల అభివృద్ధి కార్యాల యంలో సంపాదించాలని కోరారు. సదరం సర్టిఫికెట్ వున్నా లేకున్నా కూడా పరికరాలు అందించడం జరుగుతుం దని పేర్కొన్నారు. అలాగే విభిన్న ప్రతిభావంతులకు కూడ అర్హత వున్నా ప్రతి ఒక్కరికి ట్రై సైకిల్, వీల్ చైర్స్ కూడా అందించడం జరుగు తుందని అన్నారు. గ్రామ సభలలో వచ్చిన సమస్యకు సంభందించిన పనులకు ఆమోదం తెలపడం జరిగిం దని తెలిపారు. మండల విద్యాశాఖ ధికారి మాట్లాడు తూ విద్యార్థులను ప్రభుత్వ బడులలో చేర్పించడానికి అధికారులు, తల్లిదండ్రులు కృషి చేయాలనీ కోరారు. గ్రామాలలోని పలు సమస్యలను వెంటనే పరిష్కరించా లని ఎంపిడిఓ అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ లక్షినారాయణ, అధికారులు, పాల్గొన్నారు.

కస్తూరిబా పాఠశాలలో కలెక్టర్, జేసీ

(మొదటి పేజీ తరువాయి) కొన్ని ప్రశ్నలు వేసి అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి మెనూ క్రమం తప్పకుండా పాటిస్తు న్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు, లక్కిరెడ్డిపల్లె కస్తూరిబా బాలికల పాఠశాలలో లాగా ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే తమ దృష్టికి తీసుకు రావాలని భయపడకుండా చెప్పాలన్నారు,అనుమతులు లేకుండా పాఠశాల ఆవరణలోకి బయట వ్యక్తులు వస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు, అన్నమయ్య జిల్లాలోని కస్తూరిబా బాలికల పాఠశాలలను ఆకస్మిక తనిఖీలలో భాగంగా వచ్చినట్లు విద్యార్థులకు వివరించారు,అనంతరం విద్యార్థులు గురు పూజోత్సవం సందర్భంగా ప్రత్యేక గీతానికి నృత్యాన్ని ప్రదర్శించి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ల ప్రశంసలు అందుకున్నారు,బాగా నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులకు చాక్లెట్లు తెప్పించి బహుమతులుగా ప్రధానం చేశారు, అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను అడగగా పాఠశాల ఉపాధ్యాయులు రెడ్డిగీత మాట్లాడుతూ తాగునీటి సమస్య ఇప్పుడు లేదని కానీ వేసవిలో ఉంటుందన్నారు అలాగే పాఠశాల ప్రహరీ గోడ లేకపోవడంతో పాములు వస్తున్నాయని కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లారు, అలాగే విద్యార్థులకు మెనూ ప్రకారం ప్రతిరోజు గుడ్డు ఉంటుందని మెనూ క్రమం తప్పకుండా విద్యార్థులకు అందిస్తున్నామన్నారు, డిప్యూటీ తాసిల్దార్ రెడ్డయ్య, వీఆర్వోలు నరసింహులు,మహబూబ్ బాషా, రెవిన్యూ సిబ్బంది పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దురుసుగా ప్రవర్తించిన సిబ్బందిపై చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర– కడప కార్పొరేషన్: మద్యం సేవించి ఉపాధ్యాయ సంఘ నేతలను, ఉపాధ్యాయులను అసభ్యంగా మాట్లాడి ఉపాధ్యాయులపై దాడికి ప్రయ త్నించిన జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘం నాయకులు. ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు జమాల్ రెడ్డి, ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు ఇలియాస్ భాష, ఆర్థిక కార్యదర్శి రామ్మోహన్, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు వెంకట శివారెడ్డి, పి ఆర్ టి యు సిపిఎస్ రాష్ట్ర కన్వీనర్ గుజ్జల తిరుపాల్, ఎస్ ఆర్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు,నోడల్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణంరాజు, ఏపీటీఎఫ్ జిల్లా నాయకు లు అబ్దుల్లా, ఎస్ టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరాజు యాదవ్, ఎస్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రామాంజనేయులు,ఎస్టిఎఫ్ జిల్లా నాయకులు ఆవుల శ్రీనివాసులు రాజగోపాల్ రెడ్డి రామచంద్ర బాలకృష్ణ సీరియర్ ఉపాధ్యాయ నాయకులు మునయ్య సార్, సురేంద్ర నాయక్, రామ్మోహన్ రెడ్డి నాయకులు శుక్రవారం ఏడి మునీర్ ఖాన్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం సాయంత్రం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక కు సంబంధించిన ఎర్రగుంట్ల జిల్లా పరిషత్ హైస్కూల్లో కే బాలకృష్ణ (బయాలజీ) ఫైల్ గురించి మాట్లాడడానికి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయమునకు వచ్చిన ఉపాధ్యాయ సంఘం నేతలు రామాంజ నేయు లు, ఆవుల శ్రీనివాసులు, రామచంద్ర, రాజగోపాల్ రెడ్డి, ఉపాధ్యా యులపై జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పనిచేస్తున్న నిఖిలేష్, రమేష్, కృష్ణారెడ్డి లు దాడికి ప్రయత్నించి, అవమానకరంగా మాట్లాడటం జరిగిందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి చాంబర్లోకి మద్యం సేవించి రావడమే కాకుండా బయట వ్యక్తులను కార్యాలయం లోకి పిలిపించుకొని గొడవకు రండి అని సవాలు చేయడం ఎంతవరకు సబబు అన్నారు. . గురుపూజోత్సవంలో గురువుల గురించి గొప్పగా మాట్లాడి, కార్యాలయంకు వచ్చిన గురువులపై కేకలు వేస్తూ అమర్యాదగా మాట్లాడడం, . కానీ ఇంతవరకు మీరు ఎటువంటి చర్యలు తీసుకోలేదు .ఇప్పుడైనా వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరడమైనది. లేనిపక్షంలో ఉపాధ్యాయులందరితో కలిసి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద ధర్నా చేపడతామని తెలిపారు.

జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కడప : వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి, మీడియా మిత్రులకు ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని.. అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలషించారు. వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా... ఆనందంగా నిర్వహించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మట్టి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు సూచించారు.

శ్రీ కోదండ రామాలయానికి విరాళం

విశాలాంధ్ర–గాలివీడు: శ్రీ కోదండ రామాలయానికి శ్రీమతి దేవిరెడ్డి గీతా రూ. 57,116 విరాళంగా అందించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.శుక్రవారం ఆలయ రాజగోపురం ప్రారంభోత్సవం సందర్భంగా రాయచోటి వీరభద్ర స్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి డి.వి రమణారెడ్డి సతీమణి దేవి రెడ్డి గీత గోపుర కళశాల ఏర్పాటు నిమిత్తం ఈ మొత్తాన్ని విరాళంగా అందించినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా ఈ నగదు మొత్తాన్ని అందించడం పట్ల కమిటీ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

...ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి) ఇసుక సరఫరా చేయాలని ఇసుక సరఫరాలో ఎటువంటి సమస్యలు తలెత్తకూడదన్నారు. ఇసుకను ఉచితంగా ప్రజలకు అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని ప్రజలందరూ ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఉచిత ఇసుక విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకల వల్ల ప్రస్తుతం ఇప్పుడు ఇసుక లభించక ఎంతో ఇబ్బంది పడుతున్నప్పటికీ అన్ని రంగాలకు సమృద్ధిగా ఇసుక సరఫరా చేసేందుకు ప్రభుత్వం విశేష కృషి చేస్తోన్నారు. ఆర్థికంగ ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇంత గొప్ప సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నందుకు ప్రతి ఒక్కరు ఆయనకు కృతజ్ఞతలు తెలపాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాకు సంబంధించి రాజంపేట మండలం చెయ్యేరు నది వద్ద బోడుకుంటపల్లిలో మూడు ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రీచ్ ఒకటిలో 2.28 లక్షల మెట్రిక్ టన్నులు, రీచ్ రెండులో 95,700 మెట్రిక్ టన్నులు, రిచ్ మూడు లో 1.92 లక్షల మెట్రిక్ టన్నులు మొత్తంగా 5.15 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు. ఇసుక సరిపడాలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఇసుక టీచర్ ఏర్పాటు చేసి ఇసుక సమస్యను పూర్తిగా నివారించడం జరుగుతుందన్నారు.

గిరిజనలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

రెవెన్యూ ఇన్స్పెక్టర్ ని కోరిన సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్

విశాలాంధ్ర- పీలేరు : మదంపల్లి గ్రామపంచాయతీ కలికిరి వాండ్లపల్లిలో నివాసం ఉంటున్న గిరిజన కుటుంబాలకి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్ శుక్రవారం కె.వి పల్లి మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ భార్గవి నీ గిరిజనులతో కలిసి కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గిరిజన కుటుంబాలకు సంబంధించిన వీళ్లు ప్లాస్టిక్ పట్టు లతో గుడిసెలు వేసుకుని అడవిలో ఈతాకు కోసుకొచ్చి, పుడకలు, చీపురు కట్టలు తయారు చేసుకుని వాటిని అమ్ముకొని జీవం సాగిస్తున్నారని వారికి గత ప్రభుత్వంలో ఇల్లు వస్తాయి అని ఎంతగానో ఎదురు చూశారన్నారు. చివరికి ఆ ప్రభుత్వం వారికి మొండి చెయ్యి చూపించడమే గాక ప్రభుత్వంలోని కొంతమంది నాయకులు గిరిజనులు రోడ్డు పక్కనే ఉండాలా అని వారికి సంబంధించిన పోలీసుల చేత భయపెట్టి గుడిసెలు పీకి వేసి అవమానించిన సంఘటనలు కూడా జరిగాయన్నారు. ఇప్పుడు కూడా గిరిజన బిడ్డలు వారి సమస్య అధికారులకు తెలియజేద్దామని వస్తే ఆ విషయం తెలుసుకుని పోలీసులు రావడం చూస్తుంటే గిరిజన బిడ్డలకు పోలీసులంటే భయం ఏర్పడిందన్నారు నూతనంగా ఏర్పడిన ఈ ప్రభుత్వంలోనైనా వాళ్లకు పక్కా ఇల్లు మంజూరు చేయాలని వారు కోరారు దీనిపై స్పందించిన రెవిన్యూ ఇన్స్పెక్టర్ గారు వారికి సంబంధించిన వివరములు తమకు ఇవ్వాలని అవి చూసిన తర్వాత అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పక్క ఇల్లు మంజూరు చేసే విధంగా చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, గిరిజన కుటుంబాలకు సంబంధించిన వాళ్ళు చంగన్న, దొర, రవి, సౌజన్య ,కమలమ్మ ,అంజలి జ్యోతి చెంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

సబ్ జైలులో ఖైదీలకు ఆరోగ్య పరీక్షలు

విశాలాంధ్ర- పీలేరు : లైన్స్ క్లబ్ పీలేరు మరియు ఐఎంఏ పీలేరు వారి ఆధ్వర్యంలో పీలేరు సబ్ జైలు నందు ఖైదీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీలేరు ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ పి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మరియు వారి మిత్రబృందం కలిసి ఖైదీలను పరీక్షించి వారికి ఉన్నటువంటి ఆరోగ్య సమస్యలు వ్యక్తిగతంగా తెలుసుకొని వారి కావలసినటువంటి మెడిసిన్సును అందించడం జరిగినది. ఈ కార్యక్రమం సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాసుల రెడ్డి, లయన్స్ ప్రెసిడెంట్ పామిడి మహేష్, కార్యదర్శి సి విజయ్ భాస్కర్ రెడ్డి, ట్రెజరర్ చెంగయ్య, డా. ఈశ్వర్ సురేంద్ర, డా. శ్రీనివాస్ గుప్త, డా. బి.శ్రీనివాస్ నాయక్, డా. కె. అబీద్ ఖాన్, డా. భరత్, డా. ఎల్లయ్య, డా. ఉదయ్ కిరణ్, పీలేరు సబ్ జైల్ సుపరింటెండెంట్ కె. చంద్రశేఖర్ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో అపరిశుభ్రత తొలగింపు :సర్పంచ్

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం మండలం నేకనాపురం గ్రామపంచాయతీలో సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి అధ్యక్షతన వినాయక చవితి పండుగ దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అపరిశుభ్రత ప్రాంతాలను తొలగించి ఆ ప్రాంతంలో బ్లీచింగ్ పిచికారి చేశారు. గ్రామ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా జరిగే వినాయక చవితి వేడుకల్లో భాగంగా గ్రామపంచాయతీలో పలు వీధుల్లో ఉన్న అపరిశుభ్ర ప్రాంతాలు తొలగించి గ్రామ ప్రజలకు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పరిశుభ్రంగా పెడుతున్నామని గ్రామంలో వినాయక చవితి వేడుకల్లో విగ్రహాల వద్ద ఉన్న అపరిశుభ్రతను గ్రీన్ అంబాసిడర్ వాహనంలో వెయ్యాలని గ్రామాన్ని పరిశుభ్రంగా పెట్టుకోవాలి అని అన్నారు వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని నిమజ్జనానికి వెళ్లేటప్పుడు గ్రామంలో ఉన్న పిల్లలు ఎవరు రాకూడదని తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని ఆయన అన్నారు గ్రామంలో ఏర్పాటు చేస్తున్న విగ్రహం వద్ద ఆలయ కమిటీ సభ్యులు అధికారులు చెప్పినట్లు నిబంధనలు పాటించాలని తెలియజేశారు పండుగ పర్వదినాల గ్రామంలో విద్యుత్ దీపాలకు అన్ని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

ఆప్కాస్ సిబ్బందిపై అధికారులు నిర్లక్ష్యం వీడాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లి ప్రభుత్వ సర్వజన భోదన ఆసుపత్రిలో పనిచేస్తున్న ఆప్కాస్ సిబ్బంది వినాయక చవితి పండుగ పూట వేతనాలు లేక పస్తులు ఉండాల్సిందేనా అని ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తోపు కృష్ణప్ప అధికారులను ప్రశ్నించారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న ఆప్కాస్ సిబ్బందికి పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం నాలుగవ రోజు మోకాళ్ళపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆప్కాస్ సిబ్బంది నెల నెలా డ్యూటీలు చేస్తున్నా కూడా వేతనాలు ఆప్కాస్ అధికారులు చెల్లించడం లేదని కారణంగా కుటుంబ పోషణ, పిల్లల చదువుల ఫీజులు,ఇతర కుటుంబ అవసరాలకు డబ్బులు లేక అప్పులు చేసుకుంటూ ఇంటి అద్దెలు కూడా చెల్లించలేక ఇంటి యజమానులు ఇళ్ళు ఖాళీ చేయాలంటూ ఇబ్బంది పెడుతున్నారని, ఆప్కాస్ సిబ్బంది చేత పనులు చేయించుకుంటున్న అధికారులు జీతాలు చెల్లించాలని తెలియదా అని వారు ప్రశ్నించారు. జిల్లాలో ఇతర ప్రభుత్వ

ఆసుపత్రుల్లో పనిచేస్తున్న ఆప్కాస్ సిబ్బంది నెల నెలా జీతాలు తీసుకుంటున్నారని అందుకు భిన్నంగా మదనపల్లి ప్రభుత్వ సర్వజన భోదన ఆసుపత్రిలో అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆప్కాస్ సిబ్బంది వేతనాలు పట్ల అధికారులు అలసత్వం విడనాడి తక్షణమే వేతనాలు చెల్లించడానికి చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్కాస్ సిబ్బంది జ్ఞానశేఖర్, హరికృష్ణ, మాధవి, మృదుల రేవతి, గంగాదేవి, తులసి, మల్లికార్జున జయశ్రీ, పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు

మండపాల్లో కొలువుదీరనున్న గణనాథులు

పండుగ శోభను సంతరించుకున్న గ్రామాలు

విశాలాంధ్ర- గాలివీడు: వినాయక నవరాత్రి మహోత్సవాలకు మండలంలోని పరిసర ప్రాంతాలలోని మండపాలు ముస్తాబయ్యాయి. వీధుల్లో ఎటుచూసినా వినాయక మండపాలను ఏర్పాటు చేస్తుండటంతో గత ఏడాది కంటే ఈ సంవత్సరం వినాయక మండపాల సంఖ్య పెరిగింది. మండలంలోని వివిధ గ్రామాల్లో పట్టుగా పట్టణంలోని బస్టాండు,హైస్కూల్,గేటు వద్ద వినూత్న రీతిలో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేయడానికి సిద్ధమయ్యారు. తొలి పూజలు అందుకునే వినాయక నవరాత్రి మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పోలీసులు పిలుపునిచ్చారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్సై రామకృష్ణ పేర్కొన్నారు.విగ్రహాల విక్రయాల సందడి గణేష్ చవితి సందర్భంగా ఏర్పాటు చేసే గణనాధుల కొనుగోలు కోసం ప్రజలు దుకాణాల వద్ద క్యూ కట్టారు. పట్టణంలో విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న విగ్రహాలను తీసుకెళ్లేందుకు పరిసర ప్రాంతాలతో పాటు దూర ప్రాంతాల నుంచి వందలాది మంది వాహనాలలో తరలి రావడంతో సందడి నెలకొంది.

దినకర్చే వినాయక విగ్రహాల బహూకరణ

నల్లారి నేతల చేతుల మీదుగా పంపిణీ

విశాలాంధ్ర- పీలేరు :-మండలంలోని కలికిరి పంచాయతీ రెడ్డివారి పల్లి గ్రామంలో శుక్రవారంవినాయక చవితి ని పురస్కరించు కొని అండే కురవపల్లె చెందిన చార్టెడ్ అకౌంటెంట్ సిబ్బల దినకర్ సమకూర్చిన వినాయక ప్రతిమలను మాజీ మండల అధ్యక్షుడు చంద్ర కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీకర్ రెడ్డి ల చేతుల మీదుగా రెడ్డివారిపల్లె గ్రామ పరిధిలోని 13 గ్రామాలకు మూడు లక్షల విలువ కలిగిన వినాయక విగ్రహాలను అందజేశారు. ఈ విగ్రహాలను నల్లారి అనుచరుడైన దివంగత సిబ్బాల బాబు కుమారుడు చార్టెడ్ అకౌంట్ గా ఉన్న దినకర్ ఆర్థిక తోడ్పాటు అందించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఇలా ఆధ్యాత్మిక కార్యక్రమాలకు దినకర్ చేయూత నివ్వటం హర్షించదగ్గ విషయమని అన్నారు. దినకర్ మాట్లాడుతూ తాను పుట్టిన ఊరు కి ఏదోఒకటి చేయాలనే ఉద్దేశ్యంతో వినాయక చవితిని పురస్కరించుకొని విగ్రహాలను అందజేస్తానని భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడతానని చెప్పారు.అంతకుముందు పంపిణీకి విచ్చేసిన నేతలను దినకర్ పూలమాలలు, శాలువా లతో ఘనం గా సన్మానించారు.ఈ కార్యక్రమం లోస్థానిక నేతలు రాజా రెడ్డి,రహంతుల్లా, సిరాజ్ అలియాస్ షా హుర్ , శ్రీనివాస వర్మ,రమణ మోహన తదితరులు పాల్గొన్నారు.

విద్యా శాఖ సిబ్బందిపై దాడి హేయనీయం

విశాలాంధ్ర -కడప : జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పనిచేస్తున్న ఒక ఉద్యోగిపై ఒక ఉపాధ్యాయ సంఘం నాయకులు దాడిచేయడంతో డీఈఓ ఆఫీసు సిబ్బంది నిరసన చేపట్టారు.కొంతమంది ఉపాధ్యాయులు డీఈఓ ఆఫీసుకు వచ్చి తమకు సంబంధం లేని విషయాన్ని అడగడంతో మా మధ్య వాగ్వాదం జరిగిందన్నారు. దీంతో ఆ ఉపాధ్యాయులు మమ్మల్ని చెప్పుతో కొడతామని అసభ్యకరమైన పదజాలంతో దూషించారని తెలిపారు. మళ్ళీ మాపైనే కేసులు పెడతామని బెదిరింపులు కూడా చేశారన్నారు. దూషించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డీఈవో అనురాధకు వినతిపత్రం ఇచ్చామని తెలిపారు.

హిందూ సంస్కృతి, సంప్రదాయాలు గొప్పవి

నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సూర్యనారాయణ రెడ్డి

విశాలాంధ్ర -అట్లూరు: భారతదేశ సంస్కృతి సంప్రదా యాలు గొప్పవని బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ప్రముఖ క్రియాశీల నాయకులు శ్రీనివాసులు రెడ్డి లుతెలిపారు. వినాయక చవితి పండుగ సంద ర్భంగా శుక్రవారం వారు మీడియ తో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శాంతి సోదర భావంతో పండుగ జరుపు కోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ, విదేశాలలో ఉన్న తెలుగు ప్రజలందరికీ, బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కు, వారి తనయుడు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ యువ నాయకుడు రితీష్ కుమార్ రెడ్డికివినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలందరూ సుభిక్షంగా,ఆరోగ్యంగా,సుఖ సంతోషాలతో ఉండాలని మరి ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ నాయకులకు, అభిమానులకు,వీర మహిళలకు, జనసైనికులకు, బిజెపి నాయకులకు అందరికీ పేరుపేరునా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

గజ్జ పూజ మహోత్సవం

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మఠం,మండలం పరిధిలోని గుండాపురం గ్రామంలో ఈనెల ఏడవ తేదీన వినాయక చవితి పండుగ సందర్భంగా గుండాపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ అవార్డు, మరియు హంస అవార్డు గ్రహీత ఎస్ .భజన పుల్లయ్య సారధ్యంలో గజ్జ పూజ మహోత్సవాన్ని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ హంస అవార్డు గ్రహీత ఎస్ భజన పుల్లయ్య తెలిపారు. నేడు 60 మంది కోలాట మహిళల చే గజ్జ పూజ మహోత్సవం జరుగుతున్న సందర్భంగా, ఆంధ్ర, తెలంగాణ, రాష్ట్రాలలో ఉన్న చెక్కభజన కళాకారులందరూ వచ్చి సంతోషములో పాలుపంచు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా, ఎస్. ఈశ్వర్ రెడ్డి, ముఖ్య అతిథులుగా, తోట్లపల్లి అచలానంద ఆశ్రమ నిర్వాహకులు నీరజానంద స్వామి, యోగివేమన యూనివర్సిటీ సాంస్కృతిక శాఖ అధ్యాపకులు ఎస్. ఈశ్వర్ రెడ్డి, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ శిల్ప చిత్రలేఖనము నందు కళారత్న అవార్డు గ్రహీత, గొల్లపల్లి జయన్న, లలిత కళాభిరామ పింఛన్ హైదరాబాద్ వ్యవస్థాపకు లు విచ్చేయుచున్నారు. కళాకారులందరూ పాల్గొనాలన్నారు.

సంపూర్ణ పోషకాహారంపై వారోత్సవాలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని, దిరసవంచ పంచాయతీలో ని,రాజుపేట గ్రామంలోఅంగన్వాడి కేంద్రాల వద్ద సంపూర్ణ పోషకాహారం వారోత్సవాలు పై గర్భవతులకు బాలింతలకు అవగాహన కార్యక్రమాన్ని అంగన్వాడి కార్యకర్తలతో కలిసి సూపర్వైజర్ ప్రత్యూష అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు గర్భం దాచిన వెంటనే అంగన్వాడి కేంద్రాల్లో పేరు నమోదు చేయించుకోవాలని బాలింతలు కూడా ప్రతి నెల వైద్య పరీక్షలు చేయించుకొని మంచి సంపూర్ణమైన పోషకాహారం అంగన్వాడి కేంద్రాల్లో కేంద్రంలోని రాష్ట్ర ప్రభుత్వాలు పోషకాహారాలు అందిస్తుందని గర్భవతులు ఎక్కువ శాతం పాలు గుడ్లు ఆకుకూరలు తీసుకోవాలని ప్రతి అంగన్వాడి కేంద్రంలో ఆ పరిధిలోనే బాలింతలకు గర్భవతులకు పోషకాహారం అందిస్తున్నామని చిన్నపిల్లలు కూడా పోషక ఆహారం అందిస్తున్నామన్నారు ప్రతి నెలలో అంగన్వాడి కేంద్రం వద్దనే హెల్త్ సిబ్బంది ఆశ కార్యకర్తలు ఏఎన్ఎంలు గర్భవతులను బాలింతలను చిన్నారులను ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలను తీసుకుంటున్నారని ప్రతి నెల బరువులును పరిశీలన చేస్తారన్నారు. ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సిబ్బంది, గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన సమావేశం

విశాలాంధ్ర- పీలేరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఎయిడ్స్. నియంత్రణ, మరియు నివారణ సంస్థ ఈ రోజు కోర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దొడ్డి పల్లి-1లో డ్వాక్రా మహిళలకి మీకు తెలుసా ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగేంది. ఈ కార్యక్రమంతో హెచ్. వె. వి/ ఎయిడ్స్ ఎలా వస్తుంది ఎలా రాదు స్థితిని ప్రారంభంలోనె తెలుసుకోని జాగ్రత్త తీసుకోక పోతే ఎయిడ్స్ దశకు చేరే అవకాశం వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘుమిత్ర సుగుణ, అంగనవాది కార్యకర్త కోర్ సెబంది కె.రాజమ్మ కె.రెడ్డి రాణి ఎస్.షర్మిల పాల్గోన్నారు.

మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర-పీలేరు:- శ్రీ వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని సాయిబాబా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం నాయకులు అన్నారు.శ్రీ వినాయక చవితి పర్వదినం సందర్భంగా నాలుగు రోడ్ల కూడలిలో ప్రత్యేక పూజలు చేసి మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం వినాయక చవితి పండగ సందర్భంగా 2000 విగ్రహాలు చొప్పున మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్నామని వారన్నారు. ప్రతి సంవత్సరం సాయిబాబా భవన నిర్మాణ కార్మికుల సంఘం తరఫున ఉచితంగా విగ్రహాలు పంపిణీ చేస్తున్నామని మట్టి విగ్రహాలు పూజించడం వలన పర్యావరణాన్ని కాపాడుకుంటే బాధ్యత మన అందరిపై ఉందని, సాంప్రదాయబద్ధంగా సంతోషంగా అందరూ పండగ జరుపుకోవాలని ప్రతి ఒక్కరికి ఆ వినాయక స్వామి ఆశీస్సులు ఉండాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులతో పాటు, ప్రభాకర రాజు, శ్రీనివాసులు, వీరయ్య, వసంతల రాజా, తదితర భవననిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

సర్వేపల్లి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-సిద్దవటం : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం మనకు ఏ పనిలోనైనా నిబద్ధత కలిగి ఉండాలని పాఠం చెబుతుంది. ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని ప్రధానోపాధ్యాయులు నాగముని రెడ్డి తెలిపారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా 11వ పటాలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం నాగముని రెడ్డి అధ్యక్షతన జరిగిన ఒక కార్యక్రమంలో పలువు ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణ యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేసి ఆయన సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగమణి రెడ్డి ఉపాధ్యాయులు సమీర్ బాష, రామ్ సుబ్బారెడ్డి, సుబ్బరాయుడు ,సిరాజుల్ల, పోతులూరయ్య, నరసింహులు, రమణయ్య, విజయశ్రీ ,రాజమ్మ ,పరమేశ్వరి, మాధవి లత, సుజాత ,చంద్ర, మౌలాలి, హేమంత్, రాజేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమంగా చేపల వేట వెళ్లిన వారికి జరిమానా

జిల్లా మత్స్యకార శాఖ అధికారి

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ రేకలకుంట ప్రాంతాలలో అక్రమంగా చేపల వేటను లైసెన్స్ లేని వారు చేపలు పడుతున్న వారిపై అపరాధి రుసుం విధించిన జిల్లా మత్స్యకార శాఖ డిప్యూటీ డైరెక్టర్ శాంత కొంతమందికి జరిమానా రుసుములు విధించారు 2,5000జిల్లా మత్స్యకార శాఖ కిరణ్ కుమార్ తో కలిసి సాగర్ ను తనిఖీ చేసి అందులో భాగంగానే కొంతమంది అక్రమంగా చేపల వేట కొనసాగిస్తుండడంతో వారి వద్ద లైసెన్సు లేకపోవడం వారికి జరిమానా రుసుములు విధించారు. ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని లైసెన్స్ లేకుండా ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా నిబంధనలను పాటించకపోతే చర్యలు తప్పవని వారి హెచ్చరించారు. గండికోట సోమశిల పలు ప్రాంతాలలో కూడా హెచ్చరికలు జారీ చేశామని ప్రతి జాలర్లు తప్పనిసరి లైసెన్స్ ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకొని లైసెన్స్ పొందాలని లైసెన్స్ ఉన్నవారికి ప్రభుత్వం పథకాలు పూర్తిస్తాయని పథకాలతో పాటు ప్రమాద భీమా కూడా వస్తుందని ప్రతి ఒక్కరు లైసెన్స్ కు నమోదు వేసుకోవాలి అన్నారు. అర్హులైన ప్రతి మత్స్యకార కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు సబ్సిడీతో రావాల్సిన మెటీరియల్ను అందే విధంగా చూడాలని 50 సంవత్సరాలు దాటిన మత్స్యకారులకు ప్రభుత్వం పింఛన్ కల్పించాలని ఇంకా కొంత కుటుంబాలకు రేషన్ కార్డులు పక్క గృహాలు మంజూరు చేయాలని చాపలగుడ్డ సీజన్లో జీవనోపాధి కోసం కొంత ప్రభుత్వం నిధులు కేటాయించి వారికి బ్యాంకులలో రుణాల అందించాలని బ్రహ్మంగారిమఠం పరిధిలోని ఫిష్ మార్కెట్ నూతనంగా స్థలాన్ని ఏర్పాటు చేసి ఒక రేకుల షెడ్డు నియమించాలని సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని జిల్లా అధికారులకు నివేదిక ఇవ్వడంతో జిల్లా అధికారులు సమస్యలపైన జిల్లా కలెక్టర్ తో పాటు రాష్ట్ర మత్స్యకార శాఖ దృష్టికి తీసుకెళ్తామని ఇచ్చారు ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యోగివేమన విశ్వవిద్యాలయంను సందర్శించిన శ్రీ నలంద విద్యార్థులు

విశాలాంధ్ర- సిద్ధవటం : స్థానిక నలంద పాఠశాల విద్యార్థులు సెప్టెంబర్ 6వ తేదీ శుక్రవారం న కడప యోగి వేమన విశ్వవిద్యాలయం నందు లలిత కళల విభాగం వారు ఏర్పాటు చేసిన చిత్రకళల ప్రదర్శనను నలంద చిన్నారులు సందర్శించారని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మణ స్వామి తెలిపారు. మీరు మాట్లాడుతూ నేడు నలంద పాఠశాల నుంచి 35 మంది విద్యార్థులు ఆర్ట్ గ్యాలరీ, బొటానికల్ పార్కు, ఇన్సెక్టివ్ మ్యూజియంను సందర్శించడం అయినది. ఇందులో భాగంగా యోగివేమన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొని ఆవిభాగాల గురించి అవగాహన చేసుకోవడంచాలా ముఖ్యమని వారు తెలుపుతూ ఇటువంటి కార్యక్రమాలకు ప్రోత్సహించిన పాఠశాల యాజమన్యం ను వారు అభినందించారు. లలితకళ విభాగధిపతి డా. కే. మృత్యుంజయ రావు మరియు అకడమిక్ కన్సల్టెంట్ చిన్న రాయుడు,వాసవి గార్లు చిత్రాన్ని ఎలా గీయాలి ప్రతి చిత్రం వెనుక దాగి ఉన్న నిగూఢమైన ఆంతర్యాన్నివిద్యార్థులకు చాలా చక్కగా వివరించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ ప్రిన్సిపల్ పి పద్మ, ఫైన్ ఆర్ట్స్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి డా. కే. మృత్యుంజయ రావు, అకాడమిక్ కన్సల్టెంట్,చిన్న రాయుడు వెంకటేశు,వీరప్ప,వాసవి గారి ఆధ్వర్యంలో అన్ని శాఖలను సందర్శించడం జరిగినదని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది బాబు ,భార్గవి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

చవితి ఉత్సవాలకు ఆర్థిక సహాయం చేసిన అతికారి కృష్ణ

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం మండలం పెద్దపల్లె లోని గాంధీ నగర్ వాసులకి. వినాయక చవితి ఉత్సవాలకు 10000/-రూపాయలు, టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు,సీనియర్ టిడిపి నేత పుత్తా రామచంద్రయ్య చేతుల మీదుగా గాంధీ నగర గ్రామస్థులకు అందివ్వడం జరిగింది.. పుత్తా రామచంద్రయ్య మాట్లాడుతూ సిద్దవటం మండలంలో పేదలకు సహాయం చెయ్యడంలో అతికారి కుటంబానికి సాటి ఎవ్వరు లేరని,గత కొన్ని సంవత్సరాలుగా అధికారి కృష్ణ చేస్తున్న సామజిక సేవా కార్యక్రమాలు చాలా అభినందనీయం అని రామచంద్రయ్య కొనియాడారు. గాంధీ నగర్ ఉత్సవ కమిటీ వారు మాట్లాడుతూ గతంలో పుత్తా రామచంద్రయ్య గారు మాకు ఉత్సవాలకు ఆర్ధిక సహాయం చేసారని,అలాగే ఇప్పుడు ప్రజానేత అతికారి కృష్ణ గారు సహాయం చెయ్యడం మాకు చాల సంతోషదాయకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుడు రావుల సుబ్బారెడ్డి,సిద్దవటం టిడిపి యూనిట్ ఇంచార్జి పుత్తా శివానంద రాయల్,మండల తెలుగు యువత అధ్యక్షులు పుత్తా సుధీర్ రాయల్,యువనాయకులు పుత్తా బాలచంద్ర రాయల్,యూత్ లీడర్ రాజు రాయల్,మరియు గాంధీ నగర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

విశాలాంధ్ర-సిద్ధవటం : స్థానిక శ్రీ సాయి హై స్కూల్ నందు పర్యావరణ కాలుష్య రహిత మట్టి గణపతి తయారు చేసే కార్యక్రమం ఈరోజు శ్రీ సాయి హై స్కూల్ నందు కరెస్పాండెంట్ పోలు వెంకట సుబ్బయ్య ప్రిన్సిపల్ రేవతిదేవి ఆద్వర్యంలో ప్రముఖ పర్యావరణ పరి రక్షకుడు శివాజీ మరియు హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు యద్దల నంద కిషోర్ ఆద్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులకు మట్టితో, పసుపు తో వినాయక విగ్రహాల తయారీ నేర్పించి వారితో తయారు చేపించి వారు తయారు చేసిన విగ్రహాలను విద్యార్ధులకు అందించి వాటినే వారి ఇంటిలో పూజించమని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో చైతన్యం కలిగిస్తామని విద్యార్థులు తెలియ చేయడం ఆనందంగా ఉందని యద్దల నందకిశోర్ తెలిపారు.

ప్రభుత్వ వసతి గర్ల్స్ హాస్టల్‌లో వర్కర్లే అధికారులు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల కేంద్ర పరిధిలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమం వసతి గర్ల్స్ వన్ హాస్టల్ లో విద్యార్థుల నోరు కొడుతున్న ఓ వర్కరు హాస్టల్ అధికారి పై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు తెలియజే స్తున్నారు. ఆ వసతి గృహం అధికారి ఆమె ఇష్ట రాజ్యంగా విద్యార్థులకు వచ్చే మెనూ పాటించకుండా ఆ వర్క్ రే వార్డెన్ గా వ్యవహరిస్తూ హాస్టల్ వ్యవహారాలు ఆమె చూసుకుంటూ ఎవరికి సమాధానం ఇవ్వాలన్న వర్కర్లు వ్యవహారాలు నడుపుతున్నారు అయితే ఇటీవల సాంఘిక సంక్షేమ వసతి గృహాలు అభివృద్ధి కొరకు జిల్లా కలెక్టర్ ఎంఈఎఫ్ నిధులు తో వసతి గృహాలు నిధులు కేటాయించి పనులు సంవత్సరం ప్రారంభించాడు ఇప్పటికీ పూర్తి కాకపోవడం బాలికల వసతి గృహాలలో మంచినీటి కోసం అక్కడ ఉన్న కాంపౌండ్ వాళ్లను తొలగించి మరో పెద్ద యాప చెట్టును అక్కడ నుండి ఎవరు అనుమతి లేకుండా తొలగించి చెక్క పని చేసుకుండే కార్పెంటర్ కు కొంత సొమ్ముకు సంబంధించిన అధికారులు అనుమతి లేకుండా స్థానిక తాహ శీల్దార్ అమ్మకాలు చేసి బయట వ్యక్తులు ఆటో ద్వారా తరలించు తుండగా అక్కడనే మధ్యాహ్నం భోజనం ఏజెంట్లుగా పనిచేస్తున్న వ్యక్తి వర్కర్‌ను అడగగా మా మేడం అమ్మేశారని చెప్పడంతో ఆ వ్యక్తి మరో అధికారికి తెలియకుండా ఏ విధంగా అమ్మకాలు జరుగుతాయని ఎవరిని అడగగా మాట దాటు వేసింది ఈ విషయంపై ఆ వార్డెన్ అధికారిని అడగగా గత రెండు నెలలుగా అక్కడ ఉన్న చెట్టును కొమ్మలు మొద్దులు నేనే అమ్మడం జరిగిందని అమౌంట్ను బ్యాంకులో జమ చేస్తానని చెప్పడం జరిగింది

జగన్‌ది అసత్య ప్రచారం: ఎమ్మెల్యే ఆది

విశాలాంధ్ర- జమ్మలమడుగు : వరదల కారణంగా ప్రజలు ఇబ్బం దులు పడు తుంటే... మాజీ ముఖ్యమంత్రి పులివెం దుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి వారికి సాయం చేయకపోగా సిగ్గులేకుండా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని జమ్మల మడుగు ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి మండి పడ్డారు. శుక్రవారం విజయవాడ లోని వరద ప్రభావిత ప్రాంతాలను జమ్మలమడుగు టిడిపి ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డితో కలిసి పరిశీలించారు.వరద చుట్టుముట్టిన ప్రాంతాలను పడవలు, ట్రాక్టర్ పై వెళ్లి ఆహారం, త్రాగునీరు పంపిణీ వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ విజయ వాడ ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. బాధితులకు ఇంత సాయం చేస్తుంటే మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పిచ్చి పట్టినట్లు మాట్లాడుతున్నారని, మానవత్వం లేకుండా విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అనంతరం సొంత నిధులతో వరద బాధితులకు దుప్పట్లు, చీరలు, టవాళ్లు, పాలు, మెడికల్ కిట్లు, ఆహార పదార్థాలు అందిం చారు. విజయవాడలో వరద బాధితులకు పోలీసులు చేస్తున్నటువంటి సేవలను గుర్తించి 02 లక్షల రూపాయలు వారు అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయ కులు నాగేశ్వర్ రెడ్డి, రమణారెడ్డి , కుమార్ పాల్గొన్నారు.

జలజకుమారికి డాక్టరేట్ ప్రదానం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి సమీపంలోని పుంగనూరు రోడ్డు నందు గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగానికి చెందిన అధ్యాపకురాలు బి. జలజ కుమారి అసోసియేట్ ప్రొఫెసర్ సమర్పిం చిన అంశము అడ్వాన్స్ మెంటో ఇన్ సిమిలేటరీ మెజర్మెంట్, వెబ్ డాక్యుమెంట్ డెస్టినింగ్ అండ్ సెంటిమెంట్ అనాలసిస్ ఫర్ రీజినల్ లాంగ్వేజ్ డాక్యుమెం ట్ అనే అంశంపై రీసెర్చ్ చేసి కృషి చేసినం దుకుగాను జేఎన్టీ యూ", కాకినాడ వారు సెప్టెంబర్" 2న పిహెచ్ డిగ్రీ , డాక్టరేట్ అవార్డు సమర్పించారు. కళాశాల డైరెక్టర్. డాక్టర్. ఎస్. రామలింగ రెడ్డి , మరియు ప్రెసిడెంట్ ఎన్. నాగమల్లా రెడ్డి ,చైర్మన్, ఆర్ .రామ్మోహన్ రెడ్డి మరియు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కే. సతీష్ బాబు వివిధ విభాగాధిపతులు మరియు అధ్యాపకులు డాక్టరేట్ అవార్డు గ్రహీత బి. జలజ కుమారిని అభినందించారు.

మట్టి గణపతి విగ్రహాలు, మొక్కలు పంపిణీ

విశాలాంధ్ర- యర్రగుంట్ల : నేటి వినాయక చవితి పర్వ దినం నేపథ్యం లో మల్లు ఫౌ డేషన్, మన ఊరి కోసం టీమ్ ఆధ్వ ర్యంలో ఉచితంగా 101 మట్టి గణ పతి విగ్రహాలు, 101 మొక్కలను శుక్రవా రం పంపిణీ చేశా రు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని పూజిం చి మొక్కలు నాటడం ద్వారా పర్యావరణా న్ని పరిరక్షించా లని కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ రామ కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లు గోపాల్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో మల్లు నాగార్జునరెడ్డి, మల్లు రంగా రెడ్డి, యుధిష్టర్, అనిల్, పవన్, శివప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని మారుతీ నగర్ లో ఉన్న నాగా ర్జున మోడల్ స్కూల్ లో ఘనంగా వినా యక చవితి వేడుకలు నిర్వహించారు. శుక్రవారం విద్యా సంస్థల చైర్మన్ ఎం.శివశంకర్ రెడ్డి, డైరెక్టర్ ఎం. శ్రీదేవి, వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయాల సందర్శనతో భక్తి భావం

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర- గాలివీడు: ప్రస్తుత సమాజంలో దేవాల యాల ఏర్పాటు తోనే ప్రజల్లో భక్తి భావం పెంపొందడంతో పాటు సంఘంలో సమైక్యత భావం ఏర్పడుతుందని రవాణా క్రీడా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.ఆయన శుక్రవారం మండలకేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలోని నూతనంగా నిర్మించిన రాజగోపురాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రికి జిల్లా దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారి విశ్వనాధ్,గ్రామస్తులు,వేద పండితులు నాగఫణి కిషోర్ శర్మ ఆధ్వర్యంలో పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం రామాలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో విశేష కృషి చేస్తుందని తెలిపారు. గతంలో దేవాలయాల్లో ధూప దీప నైవేద్యానికి నెలకు కేవలం రూ.5000 ఇస్తుండగా ప్రస్తుతం మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అర్చ కుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఆ మొత్తాన్ని పదివేలకు పెంచడం జరిగిందన్నారు. దేవాలయ భూములు ఆక్రమణలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం టిడిపి నాయకుడు కొండ్రెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఇచ్చిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇక్కడే ప్రజా దర్బార్‌ను నిర్వహించి ప్రజాసమస్యలపై వారి వద్ద నుంచి వినతులను స్వీకరించారు. ఈకార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి,రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ,తాసిల్దార్ భాగ్యలత, మాజీ ఎంపీపీ వెంకట్ నారాయణ రెడ్డి,మాజీ మండల ఉపాధ్యక్షుడు గీదర ఈశ్వర్ రెడ్డి, సర్పంచ్ పార్థసారధిరెడ్డి, మాజీ సర్పంచులు మహమ్మద్ రియాజ్,శ్రీనివాస్ రాజు, భద్రపనాయుడు,మాజీ ఎంపీటీసీలు శేషారెడ్డి రెడ్డి ,ప్రసాద్ రెడ్డి,టిడిపి నాయకులు కసిరెడ్డి శివారెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, ధర్మారెడ్డి,మహబూబ్ బాషా, గుణశేఖర్ రెడ్డి,వీర రాఘవులు, వెంకటశివారెడ్డి, ప్రభాకర్ రెడ్డి రెడ్డప్పరెడ్డి,కుమార్ రెడ్డి, శివ, సురేష్,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులనను ఆదుకోవడం కనీసం బాధ్యత: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-వేంపల్లి: వరద బాధితులను ఆదుకోవడం మన కనీస బాధ్యతని ఎమ్మె ల్సీ భూమిరెడ్డి రామ గోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం వేంపల్లి దేవస్థానం మాజీ ఈవో ప్రతాప్ రూ.50వేలను ప్రకటించారు. ఆ మేరకు వేంపల్లెలో శుక్రవారం ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డికి ప్రతాప్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గతంలో విశాఖ హుదూద్ ఇప్పుడు విజయవాడను వరదలు ముంచెత్తా యన్నారు. అప్పట్లో హుదూద్ తుఫాను కారణంగా కకావికలైన విశాఖను కేవలం 15రోజుల్లో అప్పటి ముఖ్యమంత్రిగా చంద్రబాబు చక్కదిద్దారన్నారు. ఇప్పుడు కూడా విజయవాడ వరద ప్రాంతాలల్లో అన్నపాదులు కూడా పక్కన పెట్టి సేవా క్రియల్లో పాల్గొనడం జాతి మొత్తం గర్విస్తోంద్నారు. పాతకాలం నాటి 15వేల క్యూసెక్కుల నీరు ప్రవహించే బుడమేరుకు ఎగువన తెలంగాణా తదితర ప్రాంతాలల్లో మెండుగా వర్షాలు కురవడంతో ఒకేసారి 48వేల క్యూసెక్కుల వరదనీరు చేరిందన్నారు. ఇదంతా గత ప్రభుత్వం వైఫల్యాలే కారణమని ఆరోపించారు. అనుకోని కారణంగా జాతీయ విపత్తులు వస్తే అందుకు చంద్రబాబు ముందుంటారని విజయవాడ వరద బాదితుల పర్యటన ఒక ఉదాహరణ అన్నారు. వరదల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విజయవాడ బాధితులకు మనందరం అండగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని రామగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు.

నిమజ్జనానికి నీరు పుష్కలం

విశాలాంధ్ర-తొండూరు: గణేష్ నిమజ్జన వేడుకలకు నీరు పుష్కలంగా ఉంది. తొండూరు మండలం ఇనగలూరు వాగులో నీరు సమృద్ధిగా ఉండటంతో ఇక్కడే నిమజ్జ నం చేసేందుకు గణేష్ ఉత్సవ కమిటీ నిర్వా హకులు మొగ్గుచూపుతారు. సుమారు ఐదారేళ్లుగా మొగమూరు వాగు నీటితో కళకళలాడుతోంది. పులివెందుల, మల్లేల మరిన్ని గ్రామాల నుంచి వందలాది వినా యక ప్రతిమలను ఇక్కడే నిమజ్జనం చేస్తారు. నిమజ్జనం చేసేందుకు సౌకర్యం కూడా ఉంది. ఒకేసారి వందలాది విగ్రహాలు నిమజ్జ నానికి తరలిరావడంతో ఎటువంటి ఇబ్బం దులు లేకుండా పోలీస్ యంత్రాంగం అన్ని చర్యలు చేపడుతుంది. ఈ దఫా కూడా గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా సాగిపోవాల ని, అందుకు తమ వంతు బాధ్యతలు నిర్వహి స్తామని ఎస్ఐ ఓబన్న వెల్లడించారు.

గ్రీన్ హార్ట్ సంస్థ సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే షాజహాన్

విశాలాంధ్ర-మదనపల్లె : ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియం త్రణ, మదనపల్లె గ్రీన్ హార్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణాన్ని కాపాడటా నికి మట్టి వినాయక విగ్రహాలనే పూజిద్దామనే నినాదం తో మట్టి విగ్రహాలు మొక్కలు పంపిణీ చేశారు.శు క్రవారం స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ నందు జరిగిన విగ్రహాల పంపిణీ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా మదన పల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరయ్యారు. ఇందులో భాగంగా 200 పైగా మట్టి వినాయక విగ్రహాలు,మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ,మత సామరస్యానికి నిదర్శనంగా జరుపుకొనే వినాయక చవితి పండుగ ప్రతి కుటుంబంలోను సంతోషాన్ని నింపాలని కోరు కొంటూ పండుగ శుభాకాం క్షలు తెలి పారు. గ్రీన్ హార్ట్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మాట్లాడు తూ ప్రకృతి హితం కోసం మట్టి వినాయ కుడిని, పూజించి పర్యావరణాన్ని రక్షిద్దామని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో గుత్తికొండ త్యాగరాజు, యర్రబల్లి వెంకట రమణా రెడ్డి,బిల్డర్ తమ్మిశెట్టి రామకృష్ణ, కోన భాస్కర్, బొమ్మిశెట్టి పురుషోత్తం,ఆదెప్ప,రెడ్డి రాయల్, సిద్ధార్థ, ప్రభా కర్, కట్ట లక్ష్మీనారాయణ,నారాయణ స్వామి, చలపతి, రాట కొండ శ్రీనివాస నాయుడు,గిరి,ఎన్95 అధి నేత నక్కింటి మోహన,మైసూర్ శ్రీనివాసులు యాదవ్, రామిశెట్టి (కమలా మర్రి) కృష్ణ, జి.వి.నాయుడు,వేల్పుల వెంకటేష్,రేపన నాగరాజులు పాల్గొన్నారు.

ఘనంగా పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : ఆంధ్ర భద్రాద్రి అయిన ఒంటిమిట్ట కోదండ రామాలయంలో శుక్రవారం పవిత్రోత్స వాలు ఘనంగా నిర్వహించారు. శాస్త్రం గా వేద మంత్రాల మధ్య యాగశాల నిర్వహించారు. సీతారామ లక్ష్మణ విగ్ర హాలకు పట్టు వస్త్రాలు ఆభరణాలు శోభాయమానంగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారి కి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వీణ రాఘవా చార్యులు, వీణ మనోజ్ కుమార్లు శ్రావ ణ్ కుమార్,అధికారులు పాల్గొన్నారు.

వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ పట్ట ణంలో సరస్వతి శిశు మందిర్ అధ్యక్షు లు కేవీ సుభాష్ కుమార్ ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయార్థం విరాళా సేకరణకు సరస్వతి శిశు మందిర్ కమిటీ సభ్యులు ఉపాధ్యాయిని ఉపా ధ్యాయులు విద్యార్థులను భాగస్వాము లుగా చేస్తూ వీధి వీధిన తిరుగుతూ విరాల సేకరణను చేపట్టారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన విపత్తులో విజయవాడ ప్రజలు విలవిలలాడారని సర్వం కోల్పోయారని ప్రభుత్వము స్వచ్ఛంద సేవా సంస్థలు చేస్తున్న దానికి స్పందిస్తూ మేము సైతం అనే నినాదంతో మా వంతు బాధ్యతగా వరద బాధితులకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో రామకోటి రాజు ఆర్ఎస్ఎస్ సంఘం చాలిక్, కమిటీ నంబర్లు శ్రీనివాసులు, వెంకటశివనంద, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ టీచర్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.

మట్టి వినాయకుల విగ్రహాలు పంపిణీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మట్టి గణపతిని ప్రతిష్ఠించి-పర్యావ రణాన్ని కాపాడుదామని బిజెపి కడప జిల్లా అధ్యక్షుడు శశి భూషణ్ రెడ్డి, బొమ్మన ఫౌండేషన్ అధినేత బొమ్మ నసుబ్బా రాయుడు, బొమ్మన విజయ్ పేర్కొ న్నారు. శుక్రవారం కడప నగరంలో వై జంక్షన్‌లో బొమ్మన ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో మట్టి గణపతి బొమ్మలను ఉచి తంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో బిరం సుబ్బారెడ్డి, సింగారెడ్డి రామచంద్రారెడ్డి, బాలకృష్ణ యాదవ్, పాల్గొన్నారు.